www.akshratimes.com

తెలుగు దినపత్రిక

# అక్షర టైమ్స్

మా అక్షరం ప్రజల పక్షం

RNI.NO : APTEL/2022/90211

సంపుటి : 04 సంచిక : 55 పేజీలు : 08, వెల రూ. 1 రూ/ www.akshratimes.com బుధవారం 10 - 06 - 2026

Published by ANANTAPURAM : Circulated in Anantapuram, Satya Sai, Vijayavada, Ysr Kadapa, Annamayya, Prakasham, Bapatla,Ntr, Karimnagar,Gunturu,East Godavari, West Godavari, Kakinada, Eluru, Sri Potti Sriramulu Nellore, Kurnool



హైదరాబాద్ లో భారీ వర్షం... పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్

# మమ్మల్ని కాదు, ఫ్యాక్టరీని కాపాడండి



## క్షతగాత్రుడి మాటలతో కదిలిపోయాను : మంత్రి లోకేష్

- విశాఖ స్టీల్ ప్లాంట్ లో ఘోర ప్రమాదం
- విశాఖలో మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను పరామర్శించిన లోకేష్
- మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా, శాశ్వత ఉద్యోగం హామీ
- కేంద్ర మంత్రి కుమారస్వామి, రాష్ట్ర మంత్రి లోకేష్ పరామర్శ
- ప్రమాద కారణాలపై ముగ్గురు సభ్యులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు
- ఉక్కు కర్మాగారాన్ని కాపాడాలంటూ ఆసుపత్రిలో క్షతగాత్రుడి విజ్ఞప్తి

**అమరావతి :**

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో చోటుచేసుకున్న ఘోర ప్రమాదంలో మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు, క్షతగాత్రులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. బాధితులను పరామర్శించిన అనంతరం నారా లోకేష్ మీడియాతో మాట్లాడుతూ.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం కల్పిస్తున్న భరోసాను వివరించారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా, కాంట్రాక్ట్ లేదా పర్మనెంట్ అనే తేడా లేకుండా మృతుల కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం కల్పిస్తామని ప్రకటించారు.కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి ప్రకటించిన వివరాలను లోకేష్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం తరపున అదనంగా రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రతి కుటుంబానికి అందిస్తున్నట్లు తెలిపారు. నిన్న రాత్రి ఘటనా - మిగతా 2 లో

## విశాఖ స్టీల్ ప్లాంట్ మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు చొప్పున పరిహారం



- ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ప్రమాదస్థలిని పరిశీలించిన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- కార్మికుల నుంచి ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్న పవన్
- క్షతగాత్రులకు రూ.10 లక్షల చొప్పున పరిహారం
- కిమ్స్ ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన డిప్యూటీ సీఎం
- బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ
- త్వరలో కార్మికుల సమస్యలపై సమావేశం నిర్వహిస్తానని వెల్లడి

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విశాఖకు చేరుకున్న ఆయన కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. బాధితులను స్వయంగా అడిగి ప్రమాదం జరిగిన తీరును తెలుసుకున్నారు. అనంతరం స్టీల్ ప్లాంట్‌లోని ప్రమాద స్థలాన్ని పరిశీలించి యాజమాన్యం, ఉన్నతాధికారులతో మాట్లాడారు.ఈ ఘటనలో మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున పరిహారం అందించనున్నట్లు - మిగతా 2 లో

## నేడు విశాఖ వెళుతున్న జగన్



- స్టీల్ ప్లాంట్ ప్రమాద బాధితులకు పరామర్శ
- విశాఖ స్టీల్ ప్లాంట్ లో ఘోర ప్రమాదం
- ఎనిమిది మంది కార్మికుల దుర్మరణం
- ఘటనపై ఇప్పటికే తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన జగన్

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని రేకెత్తించింది. ఈ దారుణ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలను, అలాగే గాయపడి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించేందుకు వైసీపీ అధినేత జగన్ నేడు విశాఖలో - మిగతా 2 లో

## శరీర ఉష్ణోగ్రత 40 డిగ్రీలు దాటితే ప్రాణాంతకమే!



2 లో

- దేశవ్యాప్తంగా 45 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు
- తీవ్రమైన వడగాల్పులతో పెరుగుతున్న మరణాల సంఖ్య
- వృద్ధులు, చిన్నారులపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఎండలు
- రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గకపోవడంతో తప్పని ఆరోగ్య ముప్పు
- తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్న వైద్య నిపుణులు

## పీఓకేలో రక్తపాతం..



- పాక్‌పై అంతర్జాతీయ సమాజం చర్యలు తీసుకోవాలి - భారత్
- పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో చెలరేగిన హింస.. 30 మంది మృతి
- చౌకగా పిండి, విద్యుత్ కోరుతూ ప్రజల ఆందోళనలు
- ఘటనను తీవ్రంగా ఖండించిన భారత్
- పాక్‌ను అంతర్జాతీయ సమాజం నిలదీయాలని పిలుపు
- ప్రజలపై పాక్ బలగాల ఊచకోత అని ఆరోపణలు

**ఢిల్లీ :**

పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లోని రావల్‌కోట్‌లో చోటుచేసుకున్న హింసాత్మక ఘర్షణల్లో పౌరులు మరణించడంపై భారత్ తీవ్రంగా స్పందించింది. నిరసనకారులపై పాకిస్థాన్ సాగించిన అణచివేత చర్యలకు గానూ, ఆ దేశాన్ని అంతర్జాతీయ సమాజం జవాబుదారీని చేయాలని ఆశిస్తున్నట్లు భారత్ మంగళవారం పేర్కొంది.జూన్ 7, 8 తేదీల్లో రావల్‌కోట్‌లో భద్రతా బలగాలకు, జాయింట్ అవామీ - మిగతా 2 లో

## రానున్న రోజుల్లో ఎల్‌నినో మరింత తీవ్రరూపం



- నైరుతి రుతుపవనాల్లో తగ్గనున్న వర్షపాతం
- ఎల్‌నినో పరిస్థితులపై బులెటిన్ విడుదల చేసిన ఇన్‌కాయిస్ శాస్త్రవేత్తలు
- తగ్గనున్న నైరుతి వర్షాలు
- పర్యావరణానికి, మత్స్య పరిశ్రమకు నష్టం
- సానుకూల ఉష్ణోగ్రతలు బలహీనపడి తటస్థ స్థితి

**ఢిల్లీ :**

గత నెలలో పసిఫిక్ మహా సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతల్లో వచ్చిన మార్పుల కారణంగా ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడ్డాయని, తాజాగా అవి తీవ్ర రూపం దాల్చాయని ఇన్‌కాయిస్ శాస్త్రవేత్తలు వెల్లడించారు. వచ్చే రోజుల్లో మరింత తీవ్రతరం అవుతాయని పేర్కొన్నారు. ఈ నెల నుంచి - మిగతా 2 లో

## సగం తిన్న యాపిల్స్‌ను జనాల్లోకి విసిరిన డీకే శివకుమార్



- కర్ణాటక సీఎంపై తీవ్ర విమర్శలు
- సీఎం అయిన తర్వాత తన స్వంత నియోజకవర్గం కనకపురలో డీకేశివకుమార్ భారీ ర్యాలీ
- ఆయనకు క్రేన్ సాయంతో భారీ యాపిల్ పండ్ల దండను బహుకరించిన అభిమానులు

**బెంగళూరు :**

కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సగం తిన్న యాపిల్ పండ్లను జనాల్లోకి విసరడం విమర్శలకు తావిస్తోంది. సీఎం అయిన తర్వాత తన సొంత నియోజకవర్గం కనకపురలో డీకేశివకుమార్ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు ఆయనకు క్రేన్ సాయంతో భారీ యాపిల్ పండ్ల దండను బహూకరించారు. ఆయన ఆ దండ నుంచి యాపిల్స్ తీసి సగం తిని, మిగిలిన పండును అక్కడ - మిగతా 2 లో

## మేము 18 గంటలు కష్టపడుతుంటే హరీష్ రావు అబద్ధాలు చెబుతున్నారు



- తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- రాష్ట్ర కేబినెట్ రోజుకు 18 గంటలు ప్రజల కోసం పనిచేస్తోందన్న భట్టి
- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని దివాలా తీయించిందని మండిపాటు
- తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 76 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని వెల్లడి

**హైదరాబాద్ :**

తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బీఆర్ఎస్ నాయకులపై, ముఖ్యంగా మాజీ మంత్రి హరీష్ రావుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వరంగల్ - మిగతా 2 లో

## రికార్డు స్థాయిలో ధాన్యం సేకరించాం



2 లో

- పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ధాన్యం సేకరణలో దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి
- రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేశామని ప్రకటన
- పక్క రాష్ట్రాలు తమ కన్నా తక్కువ కొన్నాయని వెల్లడి

## ఇందిరమ్మ రాజ్యం వస్తేనే మహిళలకు గుర్తింపు ఉంటుంది

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో మహిళాశక్తి సభ
- స్వయం సహాయక బృందాలకు 553 ఆర్టీసీ బస్సులు పంపిణీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- జెండా ఊపి ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన సీఎం
- మన సంస్కృతి, సంప్రదాయంలో మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఉందన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మహిళాశక్తిని ప్రపంచానికి చాటిన ఘనత ఇందిరాగాంధీకి దక్కుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు



**హైదరాబాద్ :**

మన సంస్కృతి, సంప్రదాయంలో మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఉందన్న సీఎం రేవంత్ రెడ్డి మహిళాశక్తిని ప్రపంచానికి చాటిన ఘనత ఇందిరాగాంధీకి దక్కుతుందని తెలిపారు. స్వయం సహాయక బృందాలకు 553 ఆర్టీసీ బస్సులు పంపిణీ చేశారు. జెండా ఊపి ఆర్టీసీ బస్సులను ప్రారంభించారు. అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన సభలో పాల్గొని రేవంత్? రెడ్డి మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యంలోనే మహిళలకు గుర్తింపు ఉంటుందని అన్నారు. మహిళలతో పెట్టుకున్న ఎవరైనా అధికారంలో ఉంటారా? అని ప్రశ్నించారు. మహిళలతో పెట్టుకున్నందుకే బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోయిందని పేర్కొన్నారు.అందరికంటే ముందుంటామని మహిళలు నిరూపిస్తున్నారని, వ్యవసాయానికి ప్రాణవాయువు ఆడబిడ్డలని, ఆడబిడ్డ పుడితే మహాలక్ష్మి వచ్చిందని - మిగతా 2 లో

# సంపాదకీయం

## యుద్ధం ఉన్నట్టా... లేనట్టా?!

అయోమయాన్ని సృష్టించటానికీ, అవతలి పక్షంపై పైచేయి సాధించటానికీ ఎంతకైనా తెగించే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఈసారి అమెరికన్ కాంగ్రెస్‌కు పెద్ద అబద్ధం చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇరాన్‌తో శత్రుత్వాన్ని ఆపి, అక్కడున్న సేనలనువెంటనే వెనక్కి పిలిపించాలని 215--208 ఓట్ల తేడాతో బుధవారం అమెరికన్ కాంగ్రెస్ తీర్మానించగా, 'అసలు యుద్ధం ఎక్కడుంది? అది ఏప్రిల్ మొదటి వారంలోనే ముగిసి పోయింది. ఇరాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. అది కొనసాగుతోంది'అంటూ ట్రంప్ లేఖ రాశారు. ఇజ్రాయెల్‌తో కుమ్మక్కై, ఫిబ్రవరి 28న ఇరాన్‌పై మొదలు పెట్టిన దండయాత్ర ఇప్పటికీ ఆగలేదు. హార్మూజ్ జలసంధి ఇంకా తెరుచుకోలేదు. తమ షరతులకు తలొగ్గితేనే ఒప్పందం సాధ్యమంటూ ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఈ తీర్మానానికి కొన్ని గంటలముందు కూడా అమెరికా దాడులకు ప్రతీకారంగా కువైట్‌లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ దాడులు చేసింది. కానీ ఈ ఘర్షణల్ని యుద్ధంగా పరిగణించరాదని ట్రంప్ భాష్యం చెబుతున్నారు.నిజానికి యుద్ధం ఆపాలని ప్రతినిధుల సభ ఆదేశించినంత మాత్రాన ట్రంప్‌కొచ్చే నష్టమేం లేదు. ఆ తీర్మానం చట్టపరంగా కీలకమైన చర్యే కావొచ్చు, కానీ ఆచరణలో అదే మంత పనికొచ్చేది కాదు. నలుగురు రిపబ్లికన్ సభ్యులు డెమాక్రాట్లతో చేయి కలపటంతో తీర్మానం ఆమోదం పొందింది. 1973లో వచ్చిన యుద్ధ అధికారాల చట్టంకిందకాంగ్రెస్ అనుమతి లేకుండా అధ్యక్షుడు యుద్ధంలోకి దిగితే, రెండు నెలల్లో దాన్నిముగించాల్సి ఉంటుంది.ఒకవేళ యుద్ధం ఇంకా కొనసాగించాల్సిన అవసరం ఉందని భావిస్తే మరో 30 రోజులు పొడిగించటానికి అధ్యక్షుడికి వెసులుబాటుంది. కానీ అటు తర్వాత మాత్రం అసాధ్యం. ట్రంప్ రాసిన లేఖ ప్రకారం నిండా నెలకుమించి యుద్ధం సాగలేదు! కాల్పుల విరమణ అమల్లో ఉందంటే యుద్ధం లేనట్టేననీ, 'అవసరమైన'సందర్భాల్లో చేస్తున్న దాడుల్ని యుద్ధంగా పరిగణించరాదనీ యుద్ధ శాఖ మంత్రి పీట్ హెగ్సెత్ వాదిస్తున్నారు.తలా తోకా లేకుండా మాట్లాడటంలో ట్రంప్ సిద్ధహస్తుడు. ఒకపక్క కాంగ్రెస్ చేసిన తీర్మానం దేశభక్తి రాహిత్యమంటూనే, అదే నోటితో అదెప్పుడో ముగిసిందని చెబు తున్నారు. ఆయన తర్కం ప్రకారం యుద్ధం చేయటమే దేశభక్తి అయితే, దాన్ని నిలి పేసిన తనకూ దేశభక్తి లోపించినట్టే. ఈ వాదప్రతివాదాల మాటెలావున్నా ఇలాంటి అధ్యక్షుణ్ణి నెత్తిన పెట్టుకున్నందుకు ముున్ముందు ఆ దేశం భారీ మూల్యం చెల్లించక తప్పదు. ఈ నెలాఖరుతో యుద్ధం వంద రోజులకు చేరుతుంది.యుద్ధం ఆగేందుకు ఇప్పటికి నాలుగుసార్లు ప్రతినిధుల సభలో డెమాక్రాట్లు తీర్మానాలు పెట్టారు. కానీ మొదటి మూడుసార్లూ అవి వీగిపోయాయి. మూడోసారి తీర్మానమైతే 212--212తో ఎటూతేలకుండా ముగిసింది. ఈసారి అది నెగ్గినా ట్రంప్ తన తర్కంతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. యుద్ధంవల్ల ఇరాన్‌లో ఇంతవరకూ 3,400 మంది పౌరులు ప్రాణాలు కోల్పోగా, 13 మంది అమెరికన్ సైనికులు మరణించారు. 2,900 కోట్ల డాలర్లు ఖర్చయిందని పెంటగాన్ చెబుతుండగా, ఇదంతా ముగిసేసరికి లక్ష కోట్ల డాలర్లకు చేరుకుంటుందని నిపుణులు హెచ్చరి స్తున్నారు.ట్రంప్ మూర్ఖత్వం ఇలాగే కొనసాగితే అమెరికా నిండా మునగటం ఖాయం. దాంతో పాటు డాలర్‌తో ముడిపడివున్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థలన్నీ దివాలా స్థితికి చేరుకుంటాయి. ఇంధనం, ఎరువుల ధరలు ఆకాశాన్నంటి ఇప్పటికే ట్రంప్ రేటింగ్ నేల చూపులు చూస్తోంది. ప్రతినిధుల సభ చేసిన తీర్మానంవంటిదే రిపబ్లికన్ల ఆధిక్యతగల సెనేట్‌లో కూడా చేస్తే అమెరికా అధ్యక్షుడి సంతకం అవసరం లేకుండానే యుద్ధం ఆపాల్సి ఉంటుంది. అయితే అలాంటి సందర్భం ఎదురైనప్పుడు సైతం దాన్ని ట్రంప్ వీటో చేయొచ్చని రాజ్యాంగ నిపుణులు చెబుతున్నారు.మొత్తానికి అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ తీర్మా నిస్తే తప్ప ఇవన్నీ పెద్దగా పనికొచ్చేవి కాదు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు చొప్పున పరిహారం

**మొదటిపేజీ తరువాయి -** ప్రకటించారు. గాయపడిన వారికి రూ. 10 లక్షల చొప్పున సాయం అందిస్తామని, వారి పూర్తి చికిత్స ఖర్చులను ఆర్.ఐ.ఎన్.ఎల్. భరిస్తుందని పవన్ కళ్యాణ్ తెలిపారు. మృతుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి స్టీల్ ప్లాంట్‌లో ఉద్యోగం కల్పిస్తామన్నారు. పదవీ విరమణ ప్రయోజనాల కింద రెగ్యులర్ ఉద్యోగులకు రూ. 1.72 కోట్లు, కాంట్రాక్టు ఉద్యోగులకు రూ. 45.75 లక్షలు అందుతాయని వివరించారు. మృతుల పిల్లల చదువులకు కూడా యాజమాన్యం సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.గత 30 ఏళ్లలో ఇలాంటి ఘోర దుర్ఘటన జరగలేదని పవన్ పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన ముందు రోజు రాత్రి కూడా ప్లాంట్‌లో ఇలాంటి చిన్న సాంకేతిక లోపం తలెత్తిందని, అయితే రాత్రి వేళ కార్మికులు ఎవరూ లేకపోవడం వల్ల ఎవరికీ తెలియలేదని తన దృష్టికి తెచ్చారని ఆయన వివరించారు. ప్లాంట్‌లో భద్రతా ప్రమాణాలు, యంత్రాల ఆధునికీకరణపై దర్యాప్తు చేయడానికి ఒక ప్రత్యేక త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశామని, వారి నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.స్టీల్ ప్లాంట్ కార్మికుల సమస్యలపై, వారి భద్రతపై త్వరలోనే ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి స్వయంగా కార్మికులతో మాట్లాడతానని పవన్ హామీ ఇచ్చారు. ఇలాంటి ఘోర ప్రమాదాలు జరిగినప్పుడు కేవలం బాధపడి వదిలేయకుండా.. ఉద్యోగుల ప్రాణాలకు రక్షణ కల్పించేందుకు యాజమాన్యం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ం

## నేడు విశాఖ వెళుతున్న జగన్

**మొదటిపేజీ తరువాయి -** పర్యటించనున్నారు.ఈ ప్రమాదంపై జగన్ ఇప్పటికే తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఘటన జరిగిన వెంటనే ఆయన స్పందిస్తూ... బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందేలా చూడాలని స్థానిక వైసీపీ నాయకులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు తన గాఢ సానుభూతిని తెలియజేశారు. బాధిత కుటుంబాలకు పార్టీ శ్రేణులు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని సూచించారు. నిన్న సాయంత్రం స్టీల్‌ప్లాంట్‌లో ఒక పెద్ద పేలుడు సంభవించింది. 150 టన్నుల లాడిల్ నుండి కరిగిన ఉక్కు ఒక్కసారిగా కిందపడటంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా... మరో ఆరుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం వారు నగరంలోని వివిధ ఆసుపత్రుల్లో అత్యవసర చికిత్స పొందుతున్నారు. వీరిలో ఇద్దరి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు సమాచారం.

## పీఓకేలో రక్తపాతం..

**మొదటిపేజీ తరువాయి -** యాక్షన్ కమిటీ (జేఏఏసీ) మద్దతుదారులకు మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణలు జరిగాయి. ఈ హింసాకాండలో ఆరుగురు నిరసనకారులు, నలుగురు పోలీసులు, ఒక సామాన్య పౌరుడితో సహా 30 మంది మరణించగా, 200 మందికి పైగా గాయపడ్డారు.

**అసలేం జరిగింది**

సరసమైన ధరలకు గోధుమ పిండి, విద్యుత్ సరఫరా చేయాలని, రాజకీయ హక్కులు కల్పించడంతో పాటు తమ ప్రాంతంపై చూపుతున్న వివక్షను అంతం చేయాలని డిమాండ్ చేస్తూ జేఏఏసీ అనే పౌర సమాజ కూటమి ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలోనే నిరసనలు ఉద్రిక్తంగా మారి హింసకు దారితీశాయి. నిరసనకారులే ముందుగా కాల్పులు జరిపారని, అందుకే తాము ఆత్మరక్షణ కోసం స్పందించాల్సి వచ్చిందని పాకిస్థాన్ అధికారులు చెబుతున్నారు. అయితే, భద్రతా బలగాలే తమపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి ఊచకోతకు పాల్పడ్డాయని జేఏఏసీ నేతలు ఆరోపిస్తున్నారు. సోషల్ మీడియాలో మృతుల సంఖ్య 150 నుంచి 200 వరకు ఉండవచ్చని వదంతులు వ్యాపిస్తున్నప్పటికీ, ప్రభుత్వం కమ్యూనికేషన్ వ్యవస్థలపై ఆంక్షలు విధించడంతో వాస్తవాలను ధృవీకరించడం కష్టంగా మారింది. ఈ ఘటనపై బ్రిటన్‌లోని ప్రవాస కశ్మీరీలు పాకిస్థాన్ కాన్సులేట్ వద్ద నిరసనలు చేపట్టారు. ప్రస్తుతం పీఓకేలో బంద్ కొనసాగుతుండగా, ముజఫరాబాద్, భీంబర్, మీర్‌పూర్ వంటి ప్రాంతాల్లో పరిస్థితులు ఇంకా ఉద్రిక్తంగానే ఉన్నాయి.

## మేము 18 గంటలు కష్టపడుతుంటే హరీష్ రావు అబద్ధాలు చెబుతున్నారు

**మొదటిపేజీ తరువాయి -** జిల్లా చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామంలో 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తుంటే... హరీష్ రావు మాత్రం అబద్ధాలు ప్రచారం చేయడంలో బిజీగా ఉన్నారని మండిపడ్డారు. "రాష్ట్ర క్యాబినెట్ రోజుకు 18 గంటలు ప్రజల కోసం పనిచేస్తుంటే.. హరీష్ రావు నిత్యం అబద్ధాలు చెబుతున్నారు" అని భట్టి విమర్శించారు.పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని దోచుకుని, దివాలా తీయించిందని ఆయన ఆరోపించారు. మరి నాడు అధికారంలో ఉన్నప్పుడు పేదలకు సన్నబియ్యం ఎందుకు ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు. ఈ సందర్భంగా తమ ప్రభుత్వ విజయాలను ఆయన పంచుకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ కొద్ది కాలంలోనే 76,000 ప్రభుత్వ ఉద్యోగాలు అందించిందని, రైతులకు అండగా నిలుస్తూ తడిసిన, దెబ్బతిన్న ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తోందని తెలిపారు. అలాగే రుణమాఫీ పథకాన్ని నిలకడగా అమలు చేస్తున్నామని చెప్పారు.బీఆర్ఎస్ హయాంలో నిర్లక్ష్యానికి గురైన దేవాదుల ప్రాజెక్టును తాము వేగవంతం చేశామన్నారు. గత ప్రభుత్వం డిస్కమ్‌లకు బకాయిలు పెట్టడం వల్లే విద్యుత్ సమస్యలు వచ్చాయని, తాము ఆ బకాయిలను చెల్లిస్తూ విద్యుత్ సరఫరాను మెరుగుపరిచామని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో నెరవేరుస్తున్నామని చెప్పారు. రఘునాథపల్లిలో 230 కేవీ సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు భట్టి విక్రమార్క ప్రకటించారు.

# మమ్మల్ని కాదు, ఫ్యాక్టరీని కాపాడండి



**మొదటిపేజీ తరువాయి -** స్థలాన్ని సందర్శించిన కుమారస్వామి, ఈ మేరకు హామీ ఇచ్చారని చెప్పారు. కుటుంబంలో చదువుకున్న వారికి పర్మనెంట్ ఉద్యోగం ఇవ్వడంపై కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి నిబంధనల గురించి ప్రస్తావించగా, "అవసరమైతే కేబినెట్‌కు తీసుకెళ్లైనా దీన్ని సాధిస్తాను, ఇది నా బాధ్యత" అని కుమారస్వామి స్పష్టం చేశారని లోకేష్ వివరించారు.ప్రభుత్వం కేవలం హామీలు ఇచ్చి చేతులు దులుపుకోదని, బాధితులకు శాశ్వతంగా అండగా నిలుస్తుందని లోకేష్ స్పష్టం చేశారు. ప్రమాదం జరగగానే కలెక్టర్, సీపీ ఘటనా స్థలానికి చేరుకున్నారు. హోం మంత్రి అనిత, ఎంపీ శ్రీభరత్, పల్లా శ్రీనివాస్ కూడా వచ్చారు. కేంద్ర మంత్రులు కుమారస్వామి, వర్మ కూడా వెంటనే స్పందించి పరిస్థితిని సమీక్షించారు. కుమారస్వామి గారు ఇచ్చిన ఆదేశాల మేరకు, ఈరోజు తేదీ మారేలోపే 8 మంది మృతుల కుటుంబాల అకౌంట్లలోకి తక్షణ సాయంగా రూ.25 లక్షలు జమ చేస్తాం. దీనితో పాటు పీఎఫ్, స్టీల్ ప్లాంట్ నిబంధనల ప్రకారం రావాల్సిన మిగతా పరిహారం కూడా త్వరలోనే అందిస్తాం" అని తెలిపారు.ప్రమాదం జరిగిన తీరుపై లోతైన దర్యాప్తు జరుగుతుందని లోకేష్ అన్నారు. "ఇది కింద నుంచి లీకవ్వలేదు, పైనుంచి పొంగలేదు. ద్రవ ఉక్కు బయటకు కక్కినట్లుగా ఉంది. దీని వెనుక కారణాలను నిగ్గు తేల్చేందుకు ముగ్గురు సీనియర్ అధికారులతో ఉన్నతస్థాయి కమిటీని వేశారు. వారు ఈరోజే విశాఖ వచ్చి కార్మికులతో మాట్లాడి నివేదిక సమర్పిస్తారు. నివేదిక ఆధారంగా కఠిన చర్యలు ఉంటాయి" అని వివరించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో జరిగిన ఓ సంఘటనను లోకేష్ ఉద్వేగంగా పంచుకున్నారు. "గాయపడిన శ్రీనివాస్ అనే కార్మికుడిని పరామర్శిస్తే, ఆయన తన ఆరోగ్యం గురించి కాకుండా 'అయ్యా, మమ్మల్ని కాదు, దయచేసి విశాఖ ఉక్కును కాపాడండి. లక్షలాది కుటుంబాలు దీనిపై ఆధారపడి ఉన్నాయి' అని వేడుకున్నాడు. ఆ మాటలు కార్మికులకు ఫ్యాక్టరీతో ఉన్న అనుబంధాన్ని తెలియజేశాయి. ఆయన మాటలు నన్ను కదిలించాయి" అని అన్నారు.గతంలో వాజ్‌పేయి, చంద్రబాబు హయాంలో రూ.15 వేల కోట్ల ప్యాకేజీతో ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకున్నామని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా కార్మికుల కుటుంబాలకు అదే విధంగా ఎన్డీయే ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఉత్తరాంధ్రకు రానున్న భారీ పెట్టుబడుల నేపథ్యంలో నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని, యువతకు శిక్షణ ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని లోకేష్ హామీ ఇచ్చారు.

# రానున్న రోజుల్లో ఎల్‌నినో మరింత తీవ్రరూపం



**మొదటిపేజీ తరువాయి -** వచ్చే సంవత్సరం వరకు ఎల్‌నినో పరిస్థితులు కొనసాగుతాయని తెలిపారు.హైదరాబాద్ నగరంలోని భారత జాతీయ మహా సముద్ర సమాచార సేవల కేంద్రం (ఇన్‌కాయిస్) ఎల్‌నినో పరిస్థితులపై సోమవారం తాజా బులెటిన్ విడుదల చేసింది. పసిఫిక్ మహా సముద్రం తూర్పు భూమధ్య రేఖ ప్రాంతంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా పెరిగినట్లు భారత జాతీయ మహా సముద్ర సమాచార సేవల కేంద్రం స్పష్టం చేసింది.ఎల్‌నినో ఏర్పడిన సందర్భంలో మన దేశంలో రుతు పవనాలపై ప్రతికూల ప్రభావం ఉంటుందని ఇన్‌కాయిస్ శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. అత్యధిక వర్షపాతం నమోదు అయ్యే నైరుతి రుతు పవనాల్లో ఈసారి వర్షపాతం తగ్గుతుందని వెల్లడించారు. సముద్ర పర్యావరణానికి కూడా నష్టం కలుగుతుందని తెలిపారు. ఉత్తర హిందూ మహా సముద్రంలో తీవ్రమైన, దీర్ఘకాలిక సముద్ర ఉష్ణ తరంగాలు (మెరైన్ హీట్ వేవ్స్) ఏర్పడతాయని తెలిపారు. ఇవి సముద్ర పర్యావరణ సమతుల్యతను దెబ్బ తీస్తాయని, మత్స్య పరిశ్రమకు భారీ నష్టాన్ని కలిగిస్తాయని, పగడపు దిబ్బలను నాశనం చేస్తాయని వివరించారు.2024-26 మధ్య రెండు సంవత్సరాల్లో పసిఫిక్ మహా సముద్ర ఉష్ణోగ్రతలు అనేక మార్పులకు గురయ్యాయి. 2024 సంవత్సరం మే నెలలో అంతకుముందు ఉన్న సానుకూల ఉష్ణోగ్రతలు బలహీనపడి తటస్థ స్థితికి చేరుకున్నాయి. గత ఏడాది మే నుంచి నవంబర్ నెల మధ్య పశ్చిమ పసిఫిక్ ప్రాంతంలో సముద్ర అంతర్భాగంలో ఉష్ణోగ్రతలు దాదాపు 3 డిగ్రీల వరకు మారాయి. 2026 ఫిబ్రవరిలో పసిఫిక్ తూర్పు, మధ్య ప్రాంతాల్లో చల్లదనం తగ్గి, సముద్ర అంతర్భాగంలో ఉష్ణోగ్రత పెరగడం మొదలైంది. గత నెల 2026 పసిఫిక్ మహా సముద్రంలోని చల్లటి ఉష్ణోగ్రతలు పూర్తిగా మాయమై, ఉపరితల, అంతర్భాగ ఉష్ణోగ్రతలు 3 డిగ్రీల కంటే అధికంగా పెరిగాయి. ఇది మధ్య పసిఫిక్ ప్రాంతంలో పూర్తి స్థాయిలో ఎల్‌నినో దశ ప్రారంభమైందని సూచిస్తోంది.

# సగం తిన్న యాపిల్స్‌ను జనాల్లోకి విసిరిన డీకే శివకుమార్


**మొదటిపేజీ తరువాయి -** ఉన్న జనాల మధ్య విసిరారు. అభిమానులు ఆ యాపిల్స్ కోసం ఎగబడ్డారు. వీడియో కాస్తా వైరల్ కావడంతో విమర్శల పర్వం మొదలైంది. ఇది అహంకారానికి పరాకాష్ట అని, ప్రజలను అవమానించడమేనని నెటిజన్లు మండిపడ్డారు. ఐతే అభిమానులు మాత్రం తమ అభిమాన నాయకుడు పండు కొరికి ఇస్తే తప్పేంటి అని ప్రశ్నిస్తున్నారు.కర్ణాటక ముఖ్యమంత్రిగా పదవి చేపట్టాక తొలిసారి తన నియోజకవర్గానికి బయలుదేరిన డీకే శివకుమార్, ఆదివారం మెట్రో రైలులో ప్రయాణించారు. విధాన సౌధ స్టేషన్ నుంచి కనకపుర స్టేషన్ వరకు మెట్రోలో వచ్చిన డీకే, అనంతరం అక్కడి నుంచి రోడ్డుమార్గంలో వెళ్లారు. మెట్రోలో ఆయన ప్రయాణికులతో సరదాగా ముచ్చటించారు. సామాన్యులకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తొద్దనే ఉద్దేశంతో తాను మెట్రో రైలులో ప్రయాణించినట్టు డీకే శివకుమార్ చెప్పారు.ఇదిలా ఉండగా, కర్ణాటక నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన డీకే శివకుమార్‌కు సొంత నేతల నుంచే తలనొప్పులు ఎదురవుతూనే ఉన్నాయి. రామలింగారెడ్డి తిరుగుబాటు పరిష్కారమైందని ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రకటించిన కొద్ది రోజులకే, ప్రభుత్వంలో నెలకొన్న అసంతృప్తి వెలుగులోకి వచ్చింది. శాఖల కేటాయింపులపై అసంతృప్తితో ఉన్న ఇద్దరు మంత్రులు కాంగ్రెస్ నాయకత్వంతో చర్చల కోసం ఢిల్లీకి పయనమయ్యారు. ఇందులో బెంగళూరు అభివృద్ధి శాఖ మంత్రి కృష్ణ బైరే గౌడ కూడా ఉన్నారు. ఆయనకు శాఖ కేటాయించినప్పటికీ, ఇంకా తన శాఖ బాధ్యతలను అధికారికంగా చేపట్టలేదు. అయితే, ఆ శాఖలోని బెంగళూరు అభివృద్ధి అథారిటీ (దీణా), బెంగళూరు మెట్రోపాలిటన్ ప్రాంత అభివృద్ధి అథారిటీ (దీవీ=ణా) వంటి కీలక విభాగాలను మాత్రం సీఎం శివకుమార్ తన వద్దే ఉంచుకున్నారు. దీనిపై అసంతృప్తిగా ఉన్న కృష్ణ బేరె సీఎం డీకే శివకుమార్‌ను కూడా కలిశారు. ఈ సమస్యపై పూర్తి పరిష్కారం వచ్చిన తర్వాతే బాధ్యతలు తీసుకుంటానని కృష్ణ బేరె చెప్పరు. స్పష్టంచేశారు. ఆ రెండింటినీ బెంగళూరు అభివృద్ధి పోర్ట్‌ఫోలియో పరిధిలోకి తీసుకురావాలని కృష్ణ బైరే గౌడ పార్టీ నాయకత్వంపై ఒత్తిడి తెస్తున్నారని సమాచారం. బెంగళూరు, దాని పరిసర ప్రాంతాల్లో ప్రణాళిక, అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే ఈ రెండు ఏజెన్సీలపై నియంత్రణ లేకుండా శాఖకు పరిమిత అధికారాలు మాత్రమే ఉంటాయని మంత్రి భావిస్తున్నట్లు తెలుస్తోంది. శాఖ విషయంలో అసంతృప్తితో ఉన్నవారితో పాటు మంత్రివర్గంలో చోటు కోసం అభ్యర్థించేందుకు ఎమ్మెల్యేలు ఢిల్లీ బాట పట్టారు. డీకేకు అత్యంత సన్నిహితుడిగా పేరొందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే రిజ్వాన్ అర్షద్ కూడా ఢిల్లీకి చేరుకున్నారు.అంతకుముందు సీనియర్ మంత్రి రామలింగారెడ్డి రాజీనామా వ్యవహారం తీవ్ర కలకలం సృష్టించింది. ఆయన నీటిపారుదల శాఖ మంత్రి బాధ్యతల నుంచి వైదొలిగారు. నగరాభివృద్ధి శాఖ ఇవ్వాలని విన్నవించినా, తనకు అవగాహన లేని నీటిపారుదల శాఖ ఇచ్చారని అసంతృప్తి వ్యక్తంచేశారు. దీంతో జయనగర్‌లోని ఓ ప్రైవేట్ హోటల్‌లో మంత్రితో అర్ధరాత్రి సుదీర్ఘంగా చర్చలు జరిపారు డీకే శివకుమార్. అనంతరం ఈ సమస్య పరిష్కారమైనట్లు కర్ణాటక సీఎం ణఖ శివకుమార్ తెలిపారు. ఆయన తనకు మంచి స్నేహితుడని అన్ని సమస్యలు పరిష్కారమైనట్లు చెప్పారు. రామలింగారెడ్డి రాజీనామా అంశంపై కథలు అల్లవద్దని కర్ణాటక సీఎం సూచించారు. మరో మంత్రి కూడా కేటాయింపుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రిత్వశాఖల అప్పగింత సమయంలో సీనియార్టీని పరిగణనలోకి తీసుకోలేదని మంత్రి కేహెచ్ మునియప్ప బహిరంగంగానే తన అసంతృప్తి వ్యక్తం చేశారు. తాజా కేబినెట్ విస్తరణలో మునియప్పకు ఆహార, ప్రజా పంపిణీ శాఖను కేటాయించారు. కానీ, ఆయన మాత్రం సామాజిక సంక్షేమం లేదా వ్యవసాయ శాఖ కోరుకున్నారు.

# శరీర ఉష్ణోగ్రత 40 డిగ్రీలు దాటితే ప్రాణాంతకమే!




**మొదటిపేజీ తరువాయి -** దేశవ్యాప్తంగా తీవ్రమైన వడగాల్పులు ప్రజలను వణికిస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్ దాటి నమోదవుతుండటంతో ప్రజారోగ్యంపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ అధిక ఉష్ణోగ్రతల కారణంగా మరణాల సంఖ్య కూడా పెరుగుతోందని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. కేవలం ఒక్క రోజు తీవ్రమైన వేడి కారణంగా దేశవ్యాప్తంగా సుమారు 3,400 అదనపు మరణాలు సంభవించవచ్చని, అదే ఐదు రోజుల పాటు వడగాల్పులు కొనసాగితే ఈ సంఖ్య 30,000కు చేరవచ్చని ఓ అధ్యయనం అంచనా వేసింది.వైద్య నిపుణుల ప్రకారం, అధిక వేడి వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు దశలవారీగా తీవ్రమవుతాయి. తొలుత కండరాల నొప్పులు, వాపులు, సొమ్మసిల్లడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీని తర్వాత అలసట, తలతిరగడం, వికారం, తీవ్రమైన చెమటలతో కూడిన 'హీట్ ఎగ్జాషన్' దశకు చేరుకుంటుంది. అత్యంత ప్రమాదకరమైన 'హీట్‌స్ట్రోక్' దశలో శరీర ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెల్సియస్ దాటితే, మెదడు, గుండె, కిడ్నీల వంటి అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉంది. ఇది మూర్ఛ, కోమా వంటి ప్రాణాంతక పరిస్థితులకు దారితీయవచ్చు.వృద్ధులు, చిన్నారులు, గర్భిణులు, గుండె జబ్బులు, అధిక రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు, బయట పనిచేసే కార్మికులు ఈ వేడికి ఎక్కువగా ప్రభావితమవుతారు. పగటిపూట వేడికి అలసిన శరీరానికి ఉపశమనం లేకుండా రాత్రి ఉష్ణోగ్రతలు కూడా అధికంగా ఉండటం ఆరోగ్య సమస్యలను మరింత పెంచుతోంది.ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. నీరు, ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్స్ మజ్జిగ, ఉప్పు కలిపిన నిమ్మరసం వంటివి ఎక్కువగా తీసుకోవాలి. వదులుగా ఉండే లేత రంగు దుస్తులు ధరించాలి. ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల మధ్య బయటకు వెళ్లడం మానుకోవాలని హెచ్చరిస్తున్నారు. వాతావరణ మార్పుల కారణంగా భవిష్యత్తులో ఇలాంటి వడగాల్పుల తీవ్రత, సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

## ఇందిరమ్మ రాజ్యం వస్తేనే మహిళలకు గుర్తింపు ఉంటుంది



**మొదటిపేజీ తరువాయి -** సంతోషపడే సంస్కృతి మనదని కొనియాడారు. మహిళలను స్ఫూర్తిగా తీసుకొని పరిపాలన చేస్తున్నామని అన్నారు. అమెరికాలో మహి ళలకు ఓటు హక్కు వచ్చేందుకు వందల ఏళ్లు పట్టిందని, భారత్‌కు స్వాతంత్ర్యం రాగానే మహిళలకు ఓటు హక్కు ఇచ్చిన ఘనత నెహ్రూకి దక్కుతుందని తెలిపారు. దేశానికి తొలి మహిళా రాష్ట్రపతిని అందించిన ఘనత కాంగ్రెస్‌దేనని గుర్తు చేశారు.బీజేపీ పార్టీ అధ్యక్ష పదవిని ఒక్కసారైనా మహిళలకు ఇచ్చారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తొలి ఐదేళ్లలో ఒక్క మహిళకూ మంత్రి పదవి ఇవ్వలేదని విమర్శించారు. తమ ప్రభుత్వంలో ఇద్దరు మహిళలకు మంత్రి పదవులు ఇచ్చామని చెప్పుకొచ్చారు. స్థానిక ఎన్నికల్లో మహిళలకు రాజీవ్‌గాంధీ రిజర్వేషన్లు ఇచ్చారని, చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లకు 2013లో సోనియాగాంధీ బిల్లు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు.ఇందిరమ్మ రాజ్యం వస్తేనే మహిళలకు గుర్తింపు ఉంటుందని, మహిళలకు ఇవ్వాల్సిన రూ.4వేల కోట్ల సున్నా వడ్డీ నగదును చెల్లించలేదని, మహిళలతో పెట్టుకున్న ఎవరైనా అధికారంలో ఉంటారా అని ప్రశ్నించారు. మహిళలతో పెట్టుకున్నందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోయిందని తెలిపారు. మహిళల ఉచిత ప్రయాణం కోసం ఆర్టీసీకి రూ.10,500 కోట్లు చెల్లించామని స్పష్టం చేశారు.ఆడబిడ్డలు ఉచితంగా బస్సులో పక్క ఊరు వెళ్లి చదువుకుంటున్నారని, ఫ్రీ బస్సు వల్ల స్కూళ్లల్లో ఆడపిల్లల డ్రాపవుట్లు తగ్గాయని తెలిపారు. అంబానీ, అదానీలకు పోటీగా పెట్రోల్ బంక్‌లు, సోలార్ విద్యుత్‌ను రాష్ట్ర మహిళలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. త్వరలోనే జిల్లా మహిళా శక్తి భవనాలు నిర్మిస్తామని, హైటెక్‌సిటీ పక్కన రూ. వెయ్యి కోట్ల భూమిని మహిళా సంఘాలకు ఇచ్చామని వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతి మహిళల చేతిలో ఉందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన బతుకమ్మ చీరలను ఏనాడైనా మహిళలు కట్టుకున్నారా అని అడిగారు. తమ ప్రభుత్వం ఇచ్చిన చీర కట్టుకుని మహిళలు ఈ సభకు వచ్చారని, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే వరకు విశ్రమించనని స్పష్టం చేశారు.

## రికార్డు స్థాయిలో ధాన్యం సేకరించాం



**మొదటిపేజీ తరువాయి -** ధాన్యం సేకరణలో దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించామన్న పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రూ.35,077 వేల కోట్లు రైతుల ఖాతాలో వేశామన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. 65.91 లక్షల ఎకరాల్లో 141 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండిందని, 52 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాలని కేంద్రం చెప్పిందని అన్నారు. 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు.దేశంలో పండే వరిలో 61 శాతం తెలంగాణలోనే ఉందని మంత్రి ఉత్తమ్ తెలిపారు. పక్కరాష్ట్రం 25 లక్షల మెట్రిక్ టన్నుల వరి మాత్రమే కొనుగోలు చేసిందని, యాసంగి పంటలో పక్క రాష్ట్రాలు తమ కన్నా తక్కువ కొన్నాయన్నారు. ధాన్యం కొనుగోలు ద్వారా మహిళా సంఘాలు, పీఏసీలను బలపరుస్తున్నామన్నారు. మహిళా సంఘాల ద్వారా 53 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయించామని, రూ.171 కోట్లు మహిళా సంఘాలకు ఇచ్చామని వెల్లడించారు. పీఏసీల ద్వారా 90 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని వివరించారు.20.86 కోట్ల గోనె సంచుల్లో 18 కోట్లు మాత్రమే ఉపయోగించామన్న మంత్రి, తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఈ యాసంగి పంటలోనే ఎక్కువగా ధాన్యం సేకరించామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తమ కన్నా తక్కువ ధాన్యం సేకరించిందని, బీజేపీ పాలిత రాష్ట్రంలో కూడా ఇంత వరి సేకరణ చేయలేదన్నారు. పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు రూ.1.35 లక్షల కోట్లు ఇచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో రైతులకు రూ.లక్ష కోట్లు ఇచ్చిందని తెలిపారు. వరి సేకరణలో కేంద్రం ఇచ్చిన టార్గెట్ కంటే బీఆర్ఎస్ ప్రభుత్వం తక్కువ కొనుగోలు చేసిందని పేర్కొన్నారు.కేంద్రం ఇచ్చిన టార్గెట్ కంటే ఎక్కువగానే వరి సేకరించామని, రైతుల వద్ద ఉన్న ప్రతి వరి గింజను కొనుగోలు చేశామని పేర్కొన్నారు. తెలంగాణ నుంచి కొనుగోలు చేసే వరిని కేంద్రం ఏటా తగ్గిస్తోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో వరి ఉత్పత్తి పెంచుతుంటే కేంద్ర మాత్రం కొనుగోలు చేయడం లేదని, కేంద్రం కోటా తగ్గించినా ఎంఎస్‌పీ ప్రకారం కొనుగోలు చేస్తున్నామని తెలిపారు."దేశంలో పండే వరిలో 61 శాతం తెలంగాణలోనే ఉంది. పక్క రాష్ట్రం 25 లక్షల మెట్రిక్ టన్నుల వరి మాత్రమే కొనుగోలు చేసింది. యాసంగి పంటలో పక్క రాష్ట్రాలు, తెలంగాణ కన్నా తక్కువే కొన్నాయి. ధాన్యం కొనుగోలు ద్వారా మహిళా సంఘాలు, పీఏసీలను బలపరుస్తున్నాం. మహిళా సంఘాల ద్వారా 53 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయించాం. రూ.171 కోట్లు మహిళా సంఘాలకు ఇచ్చాం. పీఏసీల ద్వారా 90 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశాం"- ఉత్తమ్ కుమార్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి.

# ఘనంగా యోగా మహోత్సవము



**కంభం,జూన్09.అక్షర టైమ్స్ :** మార్కాపురం జిల్లా కంభం పట్టణంలో ఉన్న చెరువు కట్టపై జిల్లా కలెక్టర్ ఎన్.విజయ సునీత మరియు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో నిర్వహించిన ఈ మహత్తర కార్యక్రమంలో కంభం మరియు పరిసర ప్రాంత ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ..ఆధునిక కాలంలో యోగ సాధన యొక్క విలువ, మేలును, ఆరోగ్య విధానాలు గురించి మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ గుర్తించి దేశానికి చాటి చెప్పారు, మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి రోజూ యోగా చేయడం వలన ఈ వయసులో కూడా ఎంతో, ఆరోగ్యం గా హుషారుగా ఉన్నారు అని తెలిపారు, మనం మన ఇంట్లో ఆసనాలు వేయడం వల్ల మన శరీరం మీద ఒత్తిడి తగ్గించుకోవచ్చు అని, ఈ కంబం చెరువు కట్ట పూర్వం శ్రీ క్రిష్ణ దేవరాయలు వారి సతీమణి వరదరాజమ్మ గారి కోసం నిర్మించినారు కానీ అది నేడు ఆసియా ఖండం లోనే అతి పెద్ద చెరువుగా రూపాంతం చెందింది అని , కొత్తగా ఏర్పడిన మన మార్కాపురం జిల్లాలో మన వెనుకబడిన ప్రాంతాన్ని గుర్తించి ఈ ప్రదేశంలో ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కలెక్టర్ కి ధన్యవాదాలు తెలిపారు.వెలుగొండ ప్రాజెక్టు త్వరితగతిన పూర్తవడం వలన మరో రెండు మూడు నెలల్లో సుంకేశ్వర ,కాకర్ల, గట్టిపోడియం మూడు డ్యాములకు నీరు రాబోతున్నాయని వ్యవసాయ ఆధారిత ప్రాంతముగా రైతులు జీవిస్తున్నారని 1290 కోట్ల రూపాయలతో జిల్లాలోని 4 నియోజకవర్గాల్లో త్రాగునీరు కోసం పవన్ కళ్యాణ్ నిధులు మంజూరు చేశారని,నేడు కంబం చెరువు పర్యాటక కేంద్రంగా మరో రెండు నెలల్లో మర బోట్లు తదితర వసతుల ద్వారా పూర్తిస్థాయిలో పర్యాటక కేంద్రంగా అందుబాటులోకి రానుందని ఈ ప్రాంత అభివృద్ధి కోసం పర్యాటక శాఖ మంత్రి కందుల దగ్గేష్ 4 కోట్ల రూపాయలు అందించనున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, విద్యార్థులు, పెద్దలు పెద్ద సంఖ్యలో యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.



www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
ప్రకాశం, బాపట్ల, పల్నాడు జిల్లా


# ఏపీఏఐఎంఎస్ ఆన్లైన్ ద్వారా మాత్రమే యూరియా అమ్మకాలు

**కురిచేడు,జూన్09.అక్షర టైమ్స్ :** ఏపీఏఐఎంఎస్ ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారా మాత్రమే యూరియా మరియు డిఏపి ఎరువుల అమ్మకాలు రైతులకు నిర్వహించబడతాయని మండల వ్యవసాయ అధికారి బి. సంపత్ కుమార్ తెలిపారు. ఏపీ ఏఐఎంఎస్ ద్వారా యూరియా మరియు డిఏపి విక్రయాల ప్రధాన ఉద్దేశ్యం యూరియా వ్యవసాయేతర అవసరాలకు మళ్లిపోకుండా నిరోధించడం మరియు ప్రతి రైతు తాను సాగు చేస్తున్న పంటలకు అవసరమైన శాస్త్రీయ మోతాదుల ప్రకారం ఎరువులను అందించడం అని వివరించారు. గత ఖరీఫ్ సీజన్‌లో పంట నమోదు చేసిన రైతుల వివరాలు అన్ని రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు ఈ ఖరీఫ్ సీజన్‌లో సాగు చేయనున్న పంట వివరాలను సంబంధిత రైతు సేవా కేంద్రంలో అప్డేట్ చేయించుకుంటే, రైతు సాగు చేసే పంట ఆధారంగా శాస్త్రవేత్తలు సూచించిన మోతాదుల ప్రకారం యూరియా మరియు డిఏపి ఎరువులు అందించబడతాయని పేర్కొన్నారు. ఇప్పటికే రైతు సేవా కేంద్రాల సిబ్బంది, పిఎసిఎస్ సిబ్బంది మరియు ప్రైవేట్ డీలర్లకు ఏపీఏఐఎంఎస్ యాప్ ద్వారా ఎరువుల విక్రయ విధానంపై శిక్షణ అందించినట్లు తెలిపారు. అదేవిధంగా ఈ విధానంలో కౌలు రైతులు, ఎండోమెంట్ భూముల్లో



సాగు చేసే రైతులు, అలాగే వెబ్‌ల్యాండ్‌లో నమోదు కాని ఇతర భూముల్లో పంటలు సాగు చేసే రైతులకు కూడా పంట ఆధారంగా శాస్త్రవేత్తలు సూచించిన మోతాదుల ప్రకారం ఎరువులు అందజేయబడతాయని తెలిపారు. అందువల్ల రైతులందరూ తమ సమీప రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి, జాబితాలో తమ పేరు ఉందో లేదో, తమకు సంబంధించిన అన్ని సర్వే నంబర్లు మరియు



విస్తీర్ణ వివరాలు సరిగా నమోదయ్యాయో లేదో, అలాగే ఈ ఖరీఫ్ సీజన్‌లో సాగు చేయనున్న పంట వివరాలు సరిగ్గా నమోదు అయ్యాయో లేదో ధృవీకరించుకోవాల్సిందిగా సూచించారు. ఏదైనా సర్వే నంబర్, పేరు లేదా విస్తీర్ణం నమోదు కాకపోయినా లేదా తక్కువగా నమోదై ఉన్నా, సంబంధిత రైతు సేవా కేంద్రంలో తిరిగి నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించబడినట్లు తెలిపారు.

# అంగన్వాడి కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం





**దొనకొండ,జూన్09.అక్షర టైమ్స్ :** మండల కేంద్రమైన దొనకొండ పీఎం శ్రీ జడ్పీ హై స్కూల్ లో మంగళవారం అంగన్వాడీ కార్యకర్తలకు ఏఐ ఎర్లీ చైల్డ్ డెవలప్మెంట్ స్క్రీనింగ్ కార్యక్రమం పై ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. ఆరేళ్లలోపు చిన్నారుల శారీరక మానసిక భాష మరియు సామాజిక అభివృద్ధి దశలను సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో గుర్తించి అభివృద్ధిలో ఏవైనా లోపాలు ఉంటే ముందుగానే తెలుసుకునేలా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు సిడిపిఓ పరిమళ తెలిపారు. ఈ సందర్భంగా అంగ న్వాడి కార్యకర్తలకు ప్రత్యేక యాప్ వినియోగ విధానం చిన్నారుల వివరాల నమోదు స్క్రీనింగ్ ప్రక్రియ నివేదిక తయారీ అంశా లపై సమగ్ర అవగాహన కల్పించారు. చిన్నా రుల ఎదుగుదల లో సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా వారికి తగిన వైద్య పోషకాహార సేవలు అందించే అవకాశం ఉంటుందని వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడం లో అంగన్వాడీ కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని సిడిపిఓ సూచించారు. శిక్షణలో డాక్టర్ వెంకట నాగ మౌళి చంద్ర మోహన్, సూపర్వైజర్ సిహెచ్ సుభాషిని, అనురాధ, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్డబ్ల్యూఎస్ కాంట్రాక్టు ఉద్యోగుల 8 నెలల వేతనాలు వెంటనే మంజూరు చేయాలి





**దర్శి,జూన్09.అక్షర టైమ్స్ :** ఆర్డబ్ల్యూఎస్ కాంట్రాక్టు ఉద్యోగుల 8 నెలల వేతనాలు మంజూరు చేయాలని కోరుతూ మంగళవారం దర్శి ఆర్‌డబ్ల్యూఎస్ డివిజన్ కాంట్రాక్టు ఉద్యోగులు, కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రెండో రోజు కొనసాగిస్తున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పూర్తి సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా రాష్ట్ర అసంఘటిత కార్మికుల మరియు ఉద్యోగుల కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర చైర్మన్, దర్శి నియోజకవర్గ ఇంచార్జ్ కైపు వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ, గత 8 నెలలుగా కార్మికులకు జీతాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. ప్రజలకు తాగునీరు అందించే కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న కార్మికుల జీతాలు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్కిల్ మరియు అన్‌స్కిల్డ్ కార్మికులకు ప్రభుత్వం నిర్ణయించిన ఎస్ఎస్ఆర్ ప్రకారం వేతనాలను వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న 8 నెలల జీతాలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ కార్మికులు 8 నెలలుగా జీతాలు లేక స్థానిక ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం ముందు సమ్మె చేస్తున్నా దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, అధికార పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మీలకు ఈ సమస్య కనిపించడం లేదా అని వెంకట కృష్ణారెడ్డి ప్రశ్నించారు. ప్రజలకు మంచినీరు అందించే కార్మికులు తమ కుటుంబాలను పోషించలేని స్థితిలో ఉన్నా స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. కార్మికుల పట్ల ఈ నిర్లక్ష్య వైఖరి తగదని తెలిపారు. సంబంధిత అధికారులు, రాజకీయ నాయకులు వెంటనే స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించి, పెండింగ్ జీతాలను విడుదల చేయాలని కైపు వెంకట కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించకపోతే దర్శి, ముండ్లమూరు మండలాల్లోని ప్రతి గ్రామంలో కార్మికులతో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతారని హెచ్చరించారు. అదేవిధంగా, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో జరిగిన విషాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కార్మికులకు కైపు వెంకట కృష్ణారెడ్డి ప్రగాఢ నివాళు లర్పించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని, తగిన ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కోటంశెట్టి హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు దర్శి మండల పరిశీలకులు ఈరిగినేని వెంకట నరసయ్య, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొడవటికంటి ప్రశాంత్, దర్శి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సిరిమల్లె పొలేష్, ఎస్.కే. వలీ, ఆర్మోరు, శ్రీనివాసులు, ఆర్‌డబ్ల్యూఎస్ కార్మికులు మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తహశీల్దార్ రామకృష్ణకు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి మండల కన్వీనర్ పిల్లా చంటిబాబు



**గోకవరం,జూన్09.అక్షర టైమ్స్ :** గోకవరం మండల రెగ్యులర్ తహశీల్దార్ గా పదోన్నతి పొందిన రామకృష్ణకు గోకవరం టిడిపి మండల కన్వీనర్ పిల్లా అర్జున సారధి (చంటిబాబు) శుభాకాంక్షలు అందించారు. మంగళవారం సాయంత్రం ఎమ్మార్వో కార్యాలయం నందు చంటిబాబు, మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ మండిగ గంగాధర్, మండల టిడిపి మీడియా కో-ఆర్డినేటర్ కొంగరపు రాజు ఆయనను మర్యాదపరంగా కలిసి శాలువాతో సత్కరించి ,పుష్పగుచ్ఛాలు అందించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన రామకృష్ణకు ఎమ్మార్వో గా పదోన్నతి రావడం ఎంతో సంతోషమని, అదేవిధంగా ఇదే మండలానికి రెగ్యులర్ ఎమ్మార్వో గా నియమించడం గ్రామ ప్రజలకు ఎంతో మేలుకరమైన విషయమన్నారు. గోకవరం తహశీల్దార్ గా రామకృష్ణ బాధ్యతలు చేపట్టినాటి నుండి ఎన్నో రెవెన్యూ సమస్యలపై దృష్టి సారించడం జరిగిందన్నారు. ఎమ్మార్వో రామకృష్ణ పనితీరు పట్ల గ్రామ ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారన్నారు. విధి నిర్వహణ పట్ల క్రమశిక్షణ ,అంకితభావం ఆయనను భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేర్చే అవకాశం మెండుగా ఉందని తెలిపారు.

# పోలీస్ - మీడియా సత్సంబంధాలకు వేదికగా

# 'సైబరాబాద్ ప్రెస్ - పోలీస్ ఫ్రెండ్లీ క్రికెట్ లీగ్ - 2026' ఘనంగా ప్రారంభం

**టోర్నమెంట్‌ను ప్రారంభించిన సైబరాబాద్ సీపీ డా"ఎం.రమేష్ ఐపీఎస్**

**జూన్ 11న హోరాహోరీగా సాగనున్న ఫైనల్ మ్యాచ్**

**శేర్లింగంపల్లి,జూన్ 09.అక్షర టైమ్స్:-ప్రతినిధి :** పోలీస్ శాఖ మరియు మీడియా ప్రతినిధుల మధ్య సత్సంబంధాలను మరింత బలోపేతం చేయడం, క్రీడాస్ఫూర్తిని పెంపొందించడం లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "సైబరాబాద్ ప్రెస్ & పోలీస్ ఫ్రెండ్లీ క్రికెట్ లీగ్--2026" టోర్నమెంట్ మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. సైబరాబాద్ సీపీ కార్యాలయ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఈ క్రీడా సంబరాన్ని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా"ఎం. రమేష్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా విచ్చేసి అధికారికంగా ప్రారంభించారు.సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, అదనపు డీసీపీ షమీర్ నేతృత్వంలో జూన్ 9 నుంచి జూన్ 11 వరకు మూడు రోజుల పాటు ఈ టోర్నమెంట్ నిర్వహించనున్నారు.ఈ లీగ్‌లో పోలీసు అధికారులు, సిబ్బంది మరియు మీడియా ప్రతినిధులతో కూడిన పలు జట్లు ఉత్సాహంగా పాల్గొంటున్నాయి.

**తొలిరోజు మ్యాచ్‌ల్లో హోరాహోరీ పోరు:**

టోర్నమెంట్ తొలి రోజు జరిగిన మొదటి మ్యాచ్‌లో మల్కాజిగిరి మీడియా థండర్స్ జట్టు, క్రైమ్ పార్ట్నర్స్ జట్టుతో తలపడింది. మీడియా థండర్స్ జట్టు కెప్టెన్ వంశీ వ్యూహాత్మక నిర్ణయాలతో, ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో మల్కాజిగిరి మీడియా థండర్స్ జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో అద్భుతమైన ఆల్ రౌండ్ ప్రదర్శన కనబర్చిన జెస్తాది రాజు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును కైవసం చేసుకున్నారు.మరో మ్యాచ్‌లో ఎస్‌సీఎస్‌సీ





డిఫెండర్స్ జట్టు, శేరిలింగంపల్లి జట్టుతో పోటీ పడింది. ఎస్‌సీఎస్-సీ డిఫెండర్స్ కెప్టెన్ ప్రణవ్, శేరిలింగంపల్లి కెప్టెన్ ఖాదిర్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ పోరులో ఎస్‌సీఎస్‌సీ డిఫెండర్స్ జట్టు విజయాన్ని అందుకుంది. అత్యుత్తమ ఆటతీరుతో ఆకట్టుకున్న శివ కుమార్ కు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది.

**క్రీడలు పరస్పర గౌరవాన్ని పెంపొందిస్తాయి: సీపీ డా" ఎం.రమేష్**

ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ డా"ఎం.రమేష్ మాట్లాడుతూ.. సమాజ రక్షణలో అహర్నిశలు శ్రమించే పోలీసులకు, ప్రజా సమస్యలను వెలికితీసే మీడియా ప్రతినిధులకు మధ్య పరస్పర అవగాహన, సమన్వయం మరియు స్నేహపూర్వక వాతావరణాన్ని బలోపేతం చేయడంలో ఇటువంటి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు."క్రీడాస్ఫూర్తితో పాటు ఐక్యత, జట్టుగా పనిచేసే భావన (టీమ్ వర్క్), పరస్పర గౌరవాన్ని పెంపొందించడమే ఈ టోర్నమెంట్ యొక్క ప్రధాన ఉద్దేశం.డా"ఎం. రమేష్, ఐపీఎస్, సైబరాబాద్ సీపీ."యునైటెడ్ ఇన్ స్పిరిట్ స్ట్రాంగర్ టుగెదర్" అనే





విలక్షణమైన నినాదంతో సాగుతున్న ఈ క్రికెట్ లీగ్ ఫైనల్ మ్యాచ్ జూన్ 11న సాయంత్రం అత్యంత వైభవంగా జరగనుంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పలువురు ఉన్నతాధికారులు, పోలీసు సిబ్బంది మరియు భారీ సంఖ్యలో మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎలక్షన్ కమిషన్ కార్యాలయం వద్ద నీటి నిల్వ ప్రాంతాన్ని పరిశీలించిన జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ్



**శేర్లింగంపల్లి,జూన్09.అక్షర టైమ్స్:-ప్రతినిధి :** ఎలక్షన్ కమిషన్ కార్యాలయం వద్ద వర్షపు నీరు నిలిచిన (వాటర్ లాగింగ్) ప్రాంతాన్ని శేర్లింగంపల్లి జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ్ ఐఏఎస్ గారు మంగళవారం క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఆయనతో పాటు డిప్యూటీ కమిషనర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాజాగూడ చెరువులోకి వర్షపు నీరు సజావుగా ప్రవహించే మార్గంలో ఒక అడ్డంకి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీనిపై జోనల్ కమిషనర్ వెంటనే స్పందించి, అత్యవసర చర్యలకు ఆదేశాలు జారీ చేశారు. రంగంలోకి దిగిన సిబ్బంది హిటాచీ ఎక్స్‌కవేటర్ సహాయంతో ఆ అడ్డంకిని తక్షణమే తొలగించి, నీటి ప్రవాహాన్ని పునరుద్ధరించారు.నగర పౌరులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని జోనల్ కమిషనర్ తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో జోన్ పరిధిలోని వర్షపు నీటి నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

# ఆరోగ్య రంగంలో చారిత్రాత్మక అడుగు..

**మల్లాపూర్ లో 100 పడకల ఆసుపత్రి**





**మల్లాపూర్, జూన్09.అక్షర టైమ్స్:-ప్రతినిధి గోపగాని పాండు :** ఉప్పల్ నియోజకవర్గ ప్రజల ఎన్నో ఏళ్ల కల సాకారం దిశగా కీలక ముందడుగు పడింది. నాచారం సర్కిల్ పరిధిలోని మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్లో 100 పడకల ఆధునిక ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన జరగడంతో స్థానిక ప్రజలు, కాంగ్రెస్ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి నిరంతర కృషి ఫలితంగానే ఈ ప్రతిష్ఠాత్మక ఆసుపత్రి మంజూరైందని వారు పేర్కొన్నారు.ఈ ఆసుపత్రి అందుబాటులోకి రావడం ద్వారా నాచారం, మల్లాపూర్, హౌసింగ్ బోర్డ్, శక్తి సాయినగర్‌తో పాటు పరిసర ప్రాంతాల వేలాది కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు చేరువ కానున్నాయని తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులపై ఆధారపడాల్సిన అవసరం తగ్గి, ప్రభుత్వ స్థాయిలో నాణ్యమైన వైద్యం పొందే అవకాశం కలుగుతుందని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప్పల్ అభివృద్ధికి కృషి చేస్తున్న మందుముల పరమేశ్వర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. ప్రజల ఆరోగ్యం, అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ నాయకులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నెమలి అనిల్ కుమార్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం సలహాదారు పీజీ సుదర్శన్, మల్లాపూర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాండ్ర శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు మక్తాల బాల్‌రాజ్ గౌడ్, బెల్లం శ్రీనివాస్, జానీ వేణు, కొయలకొండ రాజేష్, వి. శ్రీనివాస్, షేక్ అన్వర్, రింకు, శ్రీను, కృష్ణతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జమ్మిగడ్డలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పర్యటన

**స్థానికులకు భరోసా ఇచ్చిన బొంతు శ్రీదేవి యాదవ్**



**కాప్రా,జూన్09.అక్షర టైమ్స్:-ప్రతినిధి గోపగాని పాండు :** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని జమ్మిగడ్డ ప్రాంతంలోని న్యూ విరాట్ కాలనీ, జేకే కాలనీలలో బొంతు శ్రీదేవి యాదవ్ విస్తృతంగా పర్యటించి స్థానికుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. కాలనీల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఆమె స్థానికులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కాలనీల్లో వీధి దీపాలు లేక రాత్రి సమయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నివాసితులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన బొంతు శ్రీదేవి యాదవ్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టించారు. ప్రజలకు అవసరమైన సౌకర్యాలు సకాలంలో అందేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని ఆమె పేర్కొన్నారు.అలాగే రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని కొన్ని మురుగు కాలువల వద్ద మూతలు లేక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు వివరించారు. దీనిపై స్పందించిన ఆమె, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని, అవసరమైన చోట్ల మురుగు కాలువల మూతల నిర్మాణం చేపట్టి వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అవసరాలకు అనుగుణంగా స్పందిస్తానని బొంతు శ్రీదేవి యాదవ్ తెలిపారు. స్థానికులు తమ సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కారానికి చర్యలు చేపట్టినందుకు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.



# పరమేశ్వర్ రెడ్డి కృషికి ఫలితం
# మల్లాపూర్ కు 100 పడకల ఆసుపత్రి మంజూరు



**మల్లాపూర్,జూన్09.అక్షర టైమ్స్:-ప్రతినిధి గోపగాని పాండు** : ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఆధునిక ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి కీలక అడుగు పడింది. నాచారం సర్కిల్ పరిధిలోని మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన జరగడంతో స్థానిక ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి నిరంతర కృషి ఫలితంగానే ఈ ఆసుపత్రి మంజూరైందని నాయకులు తెలిపారు.ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే నాచారం, మల్లాపూర్, హౌసింగ్ బోర్డ్, శక్తి సాయినగర్‌తో పాటు పరిసర ప్రాంతాల వేలాది మందికి నాణ్యమైన వైద్య సేవలు చేరువ కానున్నాయి. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందే అవకాశం కలగనుంది.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మందుముల పరమేశ్వర్ రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎస్వీ కిట్టు (కృష్ణ), ఫిరోజ్ ఖాన్, రాంప్రసాద్, అక్బర్ బాషా, రవీందర్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజల ఆరోగ్యం, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని నాయకులు పేర్కొన్నారు.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
గ్రేటర్ హైదరాబాద్, ఈస్ట్ గోదావరి,
కాకినాడ జిల్లా, వెస్ట్ గోదావరి, ఏలూరు జిల్లా

# తెలంగాణ ఆత్మగౌరవ గీతానికి చిరస్థాయి గుర్తింపు

### ఘట్కేసర్‌లో అందెశ్రీ స్మృతి వనం నిర్మాణానికి వేగం







**ఘట్కేసర్,జూన్09.అక్షర టైమ్స్:-ప్రతినిధి గోపగాని పాండు** : తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని తన గీతాలతో ప్రజల్లో నింపిన మహాకవి, రాష్ట్ర గేయ రచయిత అందెశ్రీ స్మృతిని చిరస్థాయిగా నిలిపేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఘట్కేసర్ సమీపంలో ఏర్పాటు చేయనున్న అందెశ్రీ స్మృతి వనం స్థలాన్ని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ చరిత్రలో అందెశ్రీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయనకు శాశ్వత గుర్తింపుగా స్మృతి వనాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వం ఎకరం 22 గుంటల భూమిని కేటాయించిందన్నారు.స్మృతి వనం కేవలం ఉద్యానవనంగా కాకుండా తెలంగాణ సాహిత్య, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే స్మారక కేంద్రంగా రూపుదిద్దుకోనుందని మంత్రి పేర్కొన్నారు. అందెశ్రీ జీవితం, ఉద్యమంలో ఆయన పాత్ర, సాహిత్య సేవలను భావితరాలకు పరిచయం చేసే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ, సుమారు నాలుగు కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనుల ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. త్వరలోనే పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.స్మృతి వనంలో అందెశ్రీ విగ్రహం, జీవిత చరిత్రను ప్రతిబింబించే శిలాఫలకాలు, తెలంగాణ ఉద్యమ గీతాల ప్రదర్శనశాల, సాహిత్య వేదిక, ప్రత్యేక ఉద్యానవనం, సందర్శకులకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.తెలంగాణ ఆత్మగౌరవాన్ని గీతంగా మలిచిన అందెశ్రీకి ప్రభుత్వం అందిస్తున్న ఈ గౌరవం రాష్ట్ర సాంస్కృతిక చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవనుంది.

# ఇటీవలి పరిణామాలపై వైసిపి నేతలు పిర్యాదు



**కావలి,జూన్09.అక్షర టైమ్స్** : కావలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు మరియు అభిమా నులు అందరూ కలిసి కావలి వన్ టౌన్ లోని ఎస్ఐ ఏస్ సుమన్ కి ఇటీవల పరిణామాలపై ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. ఈ ఫిర్యాదు లో ఇటీవలి కాలంలో కొందరు కూటమి రాజకీయ నాయకులు దురుద్దేశపూర్వకంగా కావలి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ని అసభ్యంగా దుర్భాషలాడడం, వారి యొక్క వ్యక్తిగత ప్రతిష్టను భంగపరచడం జరిగిందని, అలాంటి వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని మరలా మరలా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల జడ్పిటిసి సభ్యులు జంపాని రాఘవులు, కావలి వైయస్సార్సీపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, కనమర్లపూడి నారాయణ, గంధం ప్రసన్నాంజనేయులు, నెల్లూరు వెంకటేశ్వర్ రెడ్డి, కుందుర్తి కామయ్య, గుడ్లూరు మాల్యాద్రి, పుల్లయ్య, కుందుర్తి శ్రీనివాసులు, పర్సు మాల్యాద్రి, అఖిల గుంట మాల్యాద్రి, ఆర్కే కృష్ణారెడ్డి, మండలి కృష్ణారావు, గోవిందరెడ్డి, గయాజ్ భాయ్, వెంగల్ శెట్టి కళ్యాణి, నూర్ భాషా తదితర ముఖ్య నాయకులు , కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# టిడిపి నాయకులపై పలువురు దాడీ

### వైసిపి పన్నాగమని ధ్వజం

### బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే కృష్ణారెడ్డి



**కావలి,జూన్09.అక్షర టైమ్స్** : కావలి మండలం చెన్నాయపాళెంలో సోమవారం రాత్రి టీడీపీ నాయకులు అరగల కిష్టయ్య, మరికొందరిపై అదే గ్రామానికి చెందిన వైసిపి కి చెందిన వారు దాడి చేసిన సంఘటనతో వారు చికిత్స పొంద ుతున్నారు.బాధితులను కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి మంగళవారం హాస్పిటల్ కు వెళ్లి పరామర్శించారు. కిష్టయ్య ను, అనుచరులను అదే గ్రామానికి చెందిన వైసీపీ మాజీ ఏఎంసీ చైర్మన్ సన్నిపోయిన ప్రసాద్ సోదరుడు, ఉపాధ్యాయుడు ఉమామహేశ్వరరావు, అనుచరులు కలసి టీడీపీ మాజీ సర్పంచ్, దళిత నాయకుడు అరగల కృష్ణయ్యతో పాటు మరికొందరిపై మారణాయుధాలు, కర్రలతో దాడి చేసిన ఘటన అందర్నీ తీవ్రంగా కలిచివేస్తుంది. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన కృష్ణయ్య ప్రాణాపాయ పరిస్థితిలో ప్రస్తుతం ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆసుపత్రికి వెళ్లి కృష్ణయ్యని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులని అడిగి తెలుసుకోవడంతో పాటు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని, బాధ్యులను వెంటనే శిక్షించాలని పోలీసులను, అధికారులను ఎమ్మెల్యే కోరారు. బాధిత కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అభివృద్ధి ర్యాలీ

### పాల్గొన్న యలమంచి ఉదయ్ కిరణ్ టీమ్ సభ్యులు




**మియాపూర్,జూన్09.అక్షర టైమ్స్:-ప్రతినిధి** : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మియాపూర్ చౌరస్తా వద్ద నిర్వహించిన మహా బహిరంగ సభలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్ నాయకత్వంలో భారీ అభివృద్ధి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ, కాంగ్రెస్ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్ తమ టీమ్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు.ఆల్విన్ క్రాస్ రోడ్స్‌లోని విజేత నుంచి సభా ప్రాంగణం వరకు సాగిన ఈ భారీ ర్యాలీ ప్రజల ఆకాంక్షలకు, శేరిలింగంపల్లి అభివృద్ధిపై ప్రజల్లో ఉన్న విశ్వాసానికి ప్రతీకగా నిలిచింది. ర్యాలీలో పాల్గొన్న కార్యకర్తలు మాస్కులు ధరించి, అభివృద్ధి సందేశాలతో కూడిన ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రజల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

**రూ.2,000 కోట్లతో అభివృద్ధి పనుల శంకుస్థాపన:**

ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ భవిష్యత్ అభివృద్ధికి దిశానిర్దేశం చేసే సుమారు రూ.2,000 కోట్లకు పైగా విలువైన పలు ప్రతిష్టాత్మక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన జరగడం చారిత్రాత్మక ఘట్టంగా నిలిచింది.

**ప్రధాన ప్రాజెక్టులు:** మియాపూర్ ఫ్లైఓవర్, లింగంపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జ్ (ఆర్వోబీ), గచ్చిబౌలి ఐఐటీ జంక్షన్ ఫ్లైఓవర్, ఖాజాగూడ జంక్షన్ ఫ్లైఓవర్ ,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, కోర్ అర్బన్ స్కూల్స్.ఈ కీలక ప్రాజెక్టులు శేరిలింగంపల్లి అభివృద్ధికి కొత్త ఊపునిచ్చేలా రూపుదిద్దుకోనున్నాయి. ఇవి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు ఆధునిక మౌలిక సదుపాయాల విస్తరణకు దోహదపడనున్నాయి.

**ప్రజా సంక్షేమమే ధ్యేయం:**

ప్రజా సంక్షేమం, నాణ్యమైన విద్య, ఆధునిక మౌలిక సదుపాయాల అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టి నాయకత్వంలో ముందుకు సాగుతుండగా, శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి పథంలో వేగంగా పురోగమిస్తోందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.ఈ మహా అభివృద్ధి సభ, ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజల భాగస్వామ్యం, నాయకత్వం యొక్క సంకల్పం, ప్రభుత్వ అభివృద్ధి దృక్పథం కలిసిన శేరిలింగంపల్లి అభివృద్ధి చరిత్రలో మరో మైలురాయిగా నిలిచిందని నాయకులు అభిప్రాయపడ్డారు.

# హనుమంతుడి ఆశీస్సులు మాజీ సీఎం జగన్ పై, రాష్ట్ర ప్రజలపై ఉండాలి

### అభయాంజనేయ స్వామి ఉత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి కాకాణి





**పొదలకూరు,జూన్09.అక్షర టైమ్స్:-రిపోర్టర్ ఆనంద్** : పొదలకూరు పట్టణంలోని మారుతీ నగర్ లో రెడ్డి జన సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన వీర అభయ ఆంజనేయ స్వామి పూజా కార్యక్రమంలో మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి పాల్గొని ,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి జన సంఘం సేవా సమితి నిర్వాహకులు కాకాణి ని శాలువాలతో సత్కరించి, మేళ తాళాలతో, బాణాసంచా పేలుళ్లతో ,ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదలకూరులోని వీర అభయ ఆంజనేయ స్వామి ఆలయం ఎంతో పురాతనమైనదని ,ఇక్కడి స్వామివారు భక్తుల కోర్కెలు తీర్చే ఆరాధ్య దైవంగా వెలుగొందుతున్నారన్నారు.హనుమాన్ జయంతి.

# పాపిరెడ్డి కాలనీ ప్రాంతాలకు వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలి

### హెచ్‌సీయూ ఆర్టీసీ డిపో మేనేజర్‌కు బీఆర్ఎస్ నాయకుడు రవి యాదవ్ వినతిపత్రం



**శేర్లింగంపల్లి,జూన్09.అక్షర టైమ్స్:-ప్రతినిధి** : శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీల ప్రజల రవాణా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు శ్రీ మరబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు, పార్టీ శ్రేణులు కలిసి ఈరోజు హెచ్‌సీయూ ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు.పాపిరెడ్డి కాలనీ, ఆర్‌జీకే కాలనీ, సురభి కాలనీ, ఆరంభ్ టౌన్‌షిప్ తదితర ప్రాంతాలకు వెంటనే ఆర్టీసీ బస్సు సర్వీసులను ప్రారంభించాలని వారు ఈ సందర్భంగా గట్టిగా డిమాండ్ చేశారు.


**ముఖ్య విషయాలు - డిమాండ్లు:**

తీవ్ర ఇబ్బందుల్లో ప్రజలు: ఈ ప్రాంతాల్లో వేలాది మంది నివాసం ఉంటున్నప్పటికీ, సరైన బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల ఉద్యోగులు, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, మహిళలు మరియు వృద్ధులు ప్రతిరోజూ తీవ్ర అవస్థలు పడుతున్నారు.ఆటోల దోపిడీ -- ఆర్థిక భారం: లోకల్ ఆటో డ్రైవర్లు అధిక ఛార్జీలు వసూలు చేస్తుండటంతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోంది. ముఖ్యంగా హౌస్‌కీపింగ్, సెక్యూరిటీ, ప్రైవేట్ ఉద్యోగాలు చేసుకునే కార్మికులు తమ సంపాదనలో సింహభాగాన్ని ప్రయాణ ఖర్చులకే వెచ్చించాల్సి వస్తోందని రవి యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.ఆందోళన హెచ్చరిక: ప్రజల కనీస అవసరాలను గుర్తించి ఆర్టీసీ అధికారులు తక్షణమే స్పందించి బస్సు సర్వీసులను ప్రారంభించాలి. లేనిపక్షంలో బాధితుల తరఫున బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు."ప్రజల ప్రయాణ హక్కు కోసం మా పోరాటం కొనసాగుతుంది. ఈ ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించే వరకు బీఆర్ఎస్ వెనక్కి తగ్గదు."మరబోయిన రవి యాదవ్, బీఆర్ఎస్ నాయకుడు.

# చాముండేశ్వరి ఆలయం వద్ద వీధిదీపాలు వెలగక ఇబ్బందులు

### నెల రోజులుగా చీకట్లో దేవాంగ వీధి..

### వెంటనే లైట్లు ఏర్పాటు చేయాలని స్థానికుల విజ్ఞప్తి



**పొదలకూరు,జూన్09.అక్షర టైమ్స్:-రిపోర్టర్ ఆనంద్** : పొదలకూరు పట్టణంలోని దేవాంగవీధి (స్టేట్ బ్యాంకు వీధి)లో ఉన్న శ్రీ చాముండేశ్వరి ఆలయం సమీపంలో రెండు విద్యుత్ స్తంభాలకు అమర్చిన వీధిదీపాలు సుమారు నెల రోజులుగా వెలగకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఆలయానికి వచ్చే భక్తులు, వీధిలో నివసించే ప్రజలు రాత్రి వేళల్లో చీకటి కారణంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చాముండేశ్వరి ఆలయ పరిసర ప్రాంతం రద్దీగా ఉండే ప్రాంతమని, ప్రతిరోజూ భక్తులు ఆలయానికి వచ్చి వెళ్లే క్రమంలో రాత్రి సమయంలో వెలుతురు లేకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులు రాత్రివేళల్లో సంచరించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వీధిదీపాలు వెలగక పోవడం వల్ల అసాంఘిక కార్యకలాపాలకు కూడా అవకాశం ఏర్పడుతుందనే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే యాదవ వీధి మొదట్లో ట్రాన్స్ఫారం వద్ద కూడా వీధి దీపం వెలగడం లేదని ఆ వీధివాసులు చెబుతున్నారు.కాన సంబంధిత పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి, దేవాంగవీధిలోని ఆ రెండు విద్యుత్ స్తంభాలకు, యాదవ వీధిలోని స్తంభానికి వీధిదీపాలను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజల భద్రత, సౌకర్యాల దృష్ట్యా సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# మల్లాపూర్ ప్రజల చిరకాల ఆకాంక్ష సాకారం.. 100 పడకల ఆసుపత్రికి పునాది





**మల్లాపూర్,జూన్09.అక్షర టైమ్స్:-ప్రతినిధి గోపగాని పాండు** : ఉప్పల్ నియోజకవర్గ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన ప్రభుత్వ వైద్య సేవల విస్తరణ దిశగా మరో కీలక అడుగు పడింది. నాచారం సర్కిల్ పరిధిలోని మల్లాపూర్ ప్రాంతంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన జరగడంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి నిరంతర కృషి ఫలితంగానే ఈ ఆసుపత్రి మంజూరైందని వారు పేర్కొన్నారు.ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే ఉప్పల్, నాచారం, మల్లాపూర్, హౌసింగ్ బోర్డు, శక్తి సాయినగర్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు లభించనున్నాయని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు ప్రైవేట్ ఆసుపత్రులపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుందని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మందుముల పరమేశ్వర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతూ కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా పాలాభిషేకం నిర్వహించి సంబరాలు జరుపుకున్నాయి. కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు కప్పర సాయికిరణ్ గౌడ్, హౌసింగ్ బోర్డు డివిజన్ అధ్యక్షుడు పాలకూర అంజయ్య, నాచారం డివిజన్ అధ్యక్షుడు బండారు శ్రీకాంత్ గౌడ్, సీనియర్ నాయకులు దంతూరి రాజు, నూతికోటి రాజు, నెమలి అనిల్, ఎస్వి కిట్టు(కృష్ణ), జమీలా బేగం,బాలరాజు, శ్రీనివాస్, సంతోష్ రెడ్డి, అశ్వద్ధామ రెడ్డి, మహేష్ యాదవ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సమస్య పెద్దది కాదు...... ఆలోచన విధానం చిన్నది




రంగారావు మాస్టారు దగ్గర పిల్లలందరూ కూర్చొని చదువుకుంటున్నారు.వారు చదవటం పూర్తి అయిన తర్వాత మాస్టారు ప్రతి రోజు పంచ తంత్రం కథలు , చందమామ కథలు చెప్తారు.అలా ఒకరోజు ఉపాయం ఉంటే ఎంతటి అపాయాన్ని అయినా తప్పించుకొనవచ్చు అని సింహం నుండి కుందేలు ఎంత తెలివిగా తప్పించుకున్న విషయం చెప్పారు.తాతగారు పిల్లలకి అంత చక్కగా కథలు చెప్పడం వింటున్న ఐఐటీ లో ఇంజనీరింగ్ విద్య పూర్తి చేసుకుని వచ్చిన తన మనవడు ఆసక్తి గా తాతగారిని అడిగాడు.ఆలోచన విలువ చెప్పమని.అప్పుడు రంగారావు మాస్టారు ఈ విధంగా చెప్పటం మొదలు పెట్టారు.మనిషి జీవితంలో ఆలోచన ఒక ముఖ్యమైన మానసిక ప్రక్రియ. మనం ఎలా ఆలోచిస్తామో అదే మన నిర్ణయాలు, ప్రవర్తన మరియు జీవిత దిశను ప్రభావితం చేస్తుంది. ఈ ఆలోచన విధానాలను సాధారణంగా మోడ్స్ ఆఫ్ థింకింగ్ అంటారు.ఆలోచన అనేది మన బ్రెయిన్ ఇన్ఫర్మేషన్ సేకరించి ,విశ్లేషణ చేసి నిర్ణయాలు తీసుకునేటువంటి ప్రక్రియ.సరి అయిన ఆలోచన విధానం మన వ్యక్తిత్వాన్ని మారుస్తుంది. మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నాయకత్వాన్ని పెంచుతుంది .జీవన విధానాన్ని మార్చగలుగుతుంది.ఇందులో హెల్తీ థింకింగ్ , అన్ హెల్తీ థింకింగ్ ఉంటాయి. హెల్తీ థింకింగ్ లాజికల్,ఎమోషనల్ బ్యాలెన్స్, ఉంటాయి. అన్ హెల్తీ థింకింగ్ లో ఓవర్ థింకింగ్, రుమినేటివ్ థింకింగ్ ,క్యాటస్ట్రాఫిక్ థింకింగ్ అంటే చిన్న సమస్యను కూడా చాలా పెద్ద ప్రమాదకరం అయిన సమస్యగా ఊహించడం. బ్లాక్ అండ్ వైట్ థింకింగ్ అంటే ఒక సంఘటన ఆధారంగా మొత్తం వ్యవస్థను వ్యక్తిని తీర్పు ఇవ్వడం. ఏదైనా ఉదాహరణతో చెప్పగలుగుతారా అని మధు అడిగాడు. ఒక తల్లి తన ఇద్దరు పిల్లల్ని తీసుకొచ్చి ఇలా చెప్పింది ఒక సినిమాను చూస్తున్నారు కానీ పాప దానిలో ఎమోషన్ తీసుకొని ఏడుస్తుంది. బాబేమో చాలా సీరియస్ గా రెండు కత్తులను పట్టుకొని ఫైట్ చేయడానికి వచ్చాడు . ఒకే మూవీ ని ఇద్దరు భిన్నకోణాల్లో చూస్తున్నారు.ఒకే పరిస్తితిని ఇద్దరు వ్యక్తులు వేరువేరు రీతులలో అర్థం చేసుకోవడానిని మోడ్ ఆఫ్ థింకింగ్ అంటారు. మరో ఉదాహరణ నీరు లో ఒకరు ౦2శీ చూసారు.మరొకరు ప్రెషర్ ను బట్టి కరెంట్ ఎలా ఉత్పత్తి చేయాలి కనుక్కున్నారు. ఇలా ఒకే విషయంలో రెండు భిన్న విషయాలు అంటే ఆలోచనలు చేయటం మోడ్స్ ఆఫ్ థింకింగ్ అంటారు.మనిషి విజయాన్ని నిర్ణయించేది కేవలం ఐక్యూ మాత్రమే కాదు అతను ఎలా ఆలోచిస్తున్నారు అనేది అసలు విషయం. మన మెదడు ఒక కంప్యూటర్ లా పనిచేస్తుంది .కానీ కంప్యూటర్కు సాఫ్ట్వేర్ అవసరమైనట్లయితే మనిషి ఆలోచనలకు థింకింగ్ మోడ్స్ అనేది అవసరం .ప్రతి పరిస్థితుల్లో ఒకే విధమైన ఆలోచన సరిపోదు. ఒక్కొక్క సమస్యకు ఒక్కొక్క ఆలోచన విధానం అవసరం. సందర్భం బట్టి సమయాన్నిబట్టి పరిస్థితులను బట్టి అవసరాన్ని బట్టి రకరకాల ఆలోచనలు చేయాల్సివస్తుంది. ఒక్కోసారి 10 రకాల ఆలోచన చేయాల్సివస్తుంది. దాన్ని డైవర్జెంట్ థింకింగ్ అని అంటాం. ఒక్కొక్కసారి ఒక్కదాని మీద ఫోకస్ చేయాల్సి వస్తుంది . దానిని కన్వర్జెంట్ థింకింగ్ అంటాం. మరోసారి క్రియేటివిటీ వాడాల్సి వస్తుంది దానిని క్రియేటివిటీ థింకింగ్ అంటారు.ఒక్కోసారి క్రిటిసిజం చేయాల్సి వస్తుంది.ఒక్కోసారి రెండు ఆలోచన విధానాల్ని కలపాలసి వస్తుంది .ఒక్కోసారి విరుద్ధ ఆలోచన విధానాల్ని కలపాల్సి వస్తుంది .దాన్ని జానుఇసం అంటాము.ఇలా ఒకొక్క ఆలోచన విధానానికి ఒక్కో పేరు ఉంది . మోడ్స్ ఆఫ్ థింకింగ్ అంటే వివరం గా తెలుసుకుందాం.

### డైవర్జెంట్ థింకింగ్ :

ప్రస్తుతం దేశంలో ఉన్న సమస్యలలో ముఖ్యమైన సమస్య ఏంటి వంట గ్యాస్.అంటే గ్యాస్ లేదు కాబట్టి వంట చేయడం ఆపేస్తున్నామా లేదు ఏం చేసాము ఎలక్ట్రికల్ స్టవ్ వాడొచ్చు ఇండక్షన్ స్టవ్ వాడొచ్చు, ప్లేస్ ఉంటే రాళ్ళ పొయ్యి వాడవచ్చు. అలాగే ఉద్యోగాలు అందరికీ గవర్నమెంట్ జాబ్స్ రావాలంటే కుదరదు కాబట్టి స్టార్టప్ ప్రోత్సహించడము స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ రిమోట్ వర్క్ అవకాశాలు ప్రోత్సహించడం ఒక సమస్యకు పది ఆలోచనలు చేయడం అనేది డైవర్జెంట్ థింకింగ్.

**ఫార్ములు:**

ప్రాబ్లం ఇస్ ఈక్వల్ టు మల్టిపుల్ ఐడియాస్ ప్లస్ క్రియేటివిటీ ప్లస్ ధైర్యం

### కన్వర్జెంట్ థింకింగ్ :

ఒక్క విషయం మీదే ఫోకస్ పెట్టడాన్ని కన్వర్జెంట్ థింకింగ్ అని అంటాం. మహాభారతంలో ద్రోణాచార్యుల వారు శిష్యులు అందరిని విలు విద్య నేర్పేటప్పుడు దృష్టి దేనిమీద ఉన్నది అడుగుతారు.అందరూ చెట్టు మరియు వివిధ భాగాలు చెబుతారు. ఒక్క అర్జునుడు మాత్రం పక్షి కన్ను మాత్రమే కనిపిస్తుంది అంటారు..

సివిల్స్ పరీక్ష రాయవలసిన వ్యక్తి కేవలం సివిల్స్ మీద మాత్రమే పెట్టడం..ఇలా ఒక్క విషయం మీద నీ దృష్టి పెట్టడం ను కన్వర్జెంట్ థింకింగ్ అంటాం.

**ఫార్ములు:**

లాజిక్ ప్లస్ ఆధారాలు ప్లస్ నిర్ణయం ఇస్ ఈక్వల్ టు కరెక్ట్ సొల్యూషన్

### లాటరల్ ఆలోచన విధానం :

థింక్ ఔట్ ఆఫ్ ద బాక్స్ అని అంటారు. ఒక్కొక్క సారి ధైర్యం చేసి అడుగు ముందుకు వేయాలి. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు కాకుండా ఖచ్చితమైన నిర్ణయం తీసుకోవాలి. సమస్యను కొత్త కోణంలో చూడాలి.నెట్ఫ్లిక్స్ సంప్రదాయ డీవీడీ నుంచి స్ట్రీమింగ్ కు మారినట్లు.కొన్ని యూనివర్సిటీలు కేవలము చదువుతో మాత్రమే ఆగిపోకుండా విద్యార్థులు కు ఉద్యోగ అవకాశాలు కల్పించటం, ఇంటర్న్షిప్ ద్వారా ఆదాయం పొందేలా చేయటం. లాటరల్ థింకింగ్ అంటారు.

**ఫార్ములు:**

వేరుగా ఆలోచించు ప్లస్ వేరుగా చూడు ప్లస్ వేరుగా పరిష్కరించు

### ఎనలాజికల్ థింకింగ్ :

పోలికలతో కూడిన ఆలోచన విధానం ను అనాలాజికల్ ఆలోచన అంటారు. మనిషి కొత్త ఆలోచన సృష్టించేది చాలా సార్లు పోలికల ద్వారానే ప్రకృతి నుంచి టెక్నాలజీ వరకు, మైథాలజీ నుంచి ఏఐ వరకు ఎనలాజికల్ ఆలోచన విధానం మనకు కొత్తదారులు చూపించే మానసిక శక్తి. ఒక గ్రామంలో నీటి సమస్య వచ్చింది. అందరూ బావులు తవ్వాలని అనుకున్నారు ఒక రైతు మాత్రం ఇలా ఆలోచించాడు. చెట్ల వేర్లు ఎలా నీటిని లోపలికి తీసుకుంటాయో మనం కూడా చిన్న చిన్న పైపులతో ప్రతి ఇంటికి నీరు పంపితే ఎలా ఉంటుంది అలా గ్రామంలో చిన్న పైప్ లైన్ సిస్టం ఏర్పడింది. అతను ప్రకృతిని చూసే సమస్యకు పరిష్కారం కనుక్కున్నాడు.గాలిలో పక్షి ఎగరడం చూసి విమానం కనుక్కున్నారు. ఇలా ఎనలాజికల్ ఆలోచన విధానం వల్ల కష్టతరమైనటువంటి విషయాలు సులువుగా అవుతాయి కొత్తగా విషయాలు కనుక్కుంటారు ఆలోచన విధానము జీవన విధానము మెరుగుపడుతుంది కానీ కొన్నిసార్లు తప్పు పోలికలు ప్రమాదకరం కూడాను. పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లు ఉండకూడదు . దానివల్ల మరింత ప్రమాదం ఎదుర్కొనవలసి వస్తుంది.

**ఫార్ములు:**

సదృశ్యం ప్లస్ సంబంధం ఇస్ ఈక్వల్ టు ఎనలాజికల్ థింకింగ్

### మెటాకాగ్నిటివ్ థింకింగ్ :

మన ఆలోచన గురించి మనమే ఆలోచించడం ను మెటా కాగ్నిటివ్ థింకింగ్ అంటాం. అంటే నేను ఎలా ఆలోచిస్తున్నాను ,నా నిర్ణయం సరైందేనా ,నేను ఎక్కడ తప్పు చేస్తున్నాను ,ఇంకా మంచి విధంగా నేర్చుకోవచ్చా. ,ఇట్లాగా మనకు మనమే సద్విమర్శ చేసుకోడాన్ని మెటా కాగ్నిటివ్ థింకింగ్ అని అంటాము .దీనివలన ఎమోషనల్ కంట్రోల్ పెరుగుతుంది. ఆందోళన తగ్గుతుంది .సరైన నిర్ణయాలు తీసుకుంటాము .పరీక్షలో ఫెయిల్ అయితే ఎందుకు ఫెయిల్ అయ్యాము, ప్రిపరేషన్ సరిగ్గా లేదా, ఏ మెథడ్ ఉపయోగిస్తే పరీక్ష పాస్ అవుతాము, ఇలా ఆలోచించుకోవాలి. ఆలోచించడం ఒక స్థాయి అయితే మన ఆలోచనను మనమే పరిశీలించడం మెటా కాగ్నిటివ్ థింకింగ్ అంటాం.

**ఫార్ములు:**

ఆలోచన ప్లస్ స్వీయ పరిశీలన ప్లస్ సవరణ ఇస్ ఈక్వల్ టు మెటా కాగ్నిటివ్ థింకింగ్

### క్రియేటివిటీ థింకింగ్ :

క్రియేటివిటీ ఉన్నవాళ్లు ప్రపంచాన్ని శాసిస్తారు అని అంటారు. వాళ్ళు వాళ్ళు ఉన్న ప్రొఫెషన్ లో పూర్తిస్థాయి ఎదుగుదలను చూస్తారు .ఎలాన్ మస్క్ రెండు కంపెనీలలో ఒకటి టెస్లా ,రెండోది స్పేస్ ఎక్స్.టెస్లా కార్లను తయారు చేస్తుంది .ఈకో ఫ్రెండ్లీ అయినా ఎలక్ట్రిక్ కార్సును డిజైన్ చేస్తుంది .ఎన్విరాన్మెంట్ను కాపాడుతుంది . స్పేస్ ఎక్స్ స్పేస్ లోకి వెళ్లే రీయుసేబుల్ రాకెట్ను డిజైన్ చేస్తుంది. కాబట్టి స్పేస్ ట్రావెల్ తక్కువ ఖర్చులో అవుతుంది. వాటి ఫీల్డ్స్ లో ఉన్న ప్రాబ్లమ్స్ ను క్రియేటివ్ గా సాల్వ్ చేస్తున్నాయి.

**ఫార్ములు:**

పరిశీలన ప్లస్ ఊహాశక్తి ప్లస్ కొత్త అనుసంధానం ఇస్ ఈక్వల్ టు సృజనాత్మకత

### జాను సిఎం ఆలోచన విధానం :

ఒకేసారి పరస్పర విరుద్ధమైన రెండు ఆలోచనలను నిజమని భావించి కొత్త పరిష్కారం సృష్టించడం. ఇక్కడ విరుద్ధం అనగా వైరం కాదు ఒక కొత్త ఆవిష్కరణ దాగి ఉంటుంది .ఆలస్యం అమృతం విషం . నిదానమే ప్రధానం రెండూ అవసరమే సందర్భాన్ని బట్టి వాడతాం.గ్రామీణ సంప్రదాయం మోడరన్ డిజిటల్ బిజినెస్ . చాలా అద్భుతమైన ఉదాహరణ పేడతో చేసిన పిడకలు ఆన్లైన్ సేల్ చేస్తున్నారు.

**ఫార్ములు:**

విరుద్ధ ఆలోచన ప్లస్ ఒకేసారి అంగీకారం ఇస్ ఈక్వల్ టు సృజనాత్మక పరిష్కారం

### ఫస్ట్ ప్రిన్సిపల్ పాటర్న్ :

చిన్న చిన్న మూలసత్యాలుగా విడగొట్టడం సమస్య గుర్తించి చిన్న చిన్న భాగాలుగా విడగొట్టి కొత్త పరిష్కారం నిర్మించుకోవడం .ఒక విద్యార్థి చాలా ఆందోళనగా ఉంటున్నాడు .కారణం తెలుసుకోవడం ప్రధాన కారణం .తల్లిదండ్రులతో ఆ విద్యార్థికి ఉన్న అనుబంధం అతని ఉపాధ్యాయులతో ఆ పిల్లవాడికి మధ్య ఉన్నటువంటి అనుబంధము .తన స్నేహితులతో ఎలా మెలుగుతున్నాడు. ఏమైనా ఒంటరిగా సమస్యలు ఎదుర్కొంటున్నాడ .ఇవన్నీ తెలుసుకుని ఆ విద్యార్థికి సరియైన శిక్షణ ఇవ్వడం అనేది చాలా ముఖ్యమైన అంశం.

**ఫార్ములు:**

సమస్య ప్లస్ మూల సత్యాలు ఇస్ ఈక్వల్ టు కొత్త పరిష్కారం

### సెకండ్ ఆర్డర్ థింకింగ్ :

ఇప్పుడు ఇది చేస్తే వెంటనే ఏమవుతుంది మాత్రమే కాదు దాని తర్వాత ఇంకేం జరుగుతుంది అని ముందుగానే ఆలోచించడం. తక్షణ ఫలితము భవిష్యత్తు ప్రభావాలు పర్యవసానాల గొలుసు. ప్రయత్నం చేయడం మాత్రమే కాదు ఆ అడుగు భవిష్యత్తులో ఎక్కడికి తీసుకెళ్తుందో ముందే చూడడం. ఇప్పటికీ ఏ ఐ ప్రపంచంలో ఒకే కోణంలో ఆలోచించడం సరిపోదు. ఏ ఐ అప్పటికప్పుడు సమాధానం ఇస్తుంది .దానివల్ల ఆధారపడడం పెరుగుతుంది .ఆలోచన విధానం తగ్గుతుంది .భవిష్యత్తులో మరిన్ని సమస్యలను ఎదుర్కొనవలసి వస్తుంది.

**ఫార్ములు:**

సమస్య ప్లస్ తక్షణ ఫలితం ప్లస్ దీర్ఘ కాల ప్రభావం ఇస్ ఈక్వల్ టు తదుపరి పరిణామం

### అసోసియేటివ్ థింకింగ్ :

రెండు వేరువేరు ఆలోచనలను కలిపి కొత్త ఆలోచన తయారు చేయడం. టీ షాపు ప్లస్ గ్రంధాలయము ఇస్ ఈక్వల్ టు కొత్తగా కేఫ్ ఐడియా. వాట్సాప్ లో పేమెంట్స్ కూడా చేస్తున్నారు అలాగే యూపీఐ లో చాట్ కూడా చేస్తున్నారు.

**ఫార్ములు:**

రెండు ఆలోచనలు ప్లస్ సంబంధం ప్లస్ కొత్త ఆలోచన ఇస్ ఈక్వల్ టు అసోసియేటివ్ థింకింగ్

### ముగింపు :

సరియైన ఆలోచన విధానం నిర్ణయాలను ప్రభావితం చేస్తుంది. సంబంధాలను ప్రభావితం చేస్తుంది. వ్యాపార విజయాన్ని నిర్ణయిస్తుంది.

మన జీవితం మొత్తం ఆలోచన మీద ఆధారపడి ఉంటుంది. ఒకే సమస్యను కొందరు భావోద్వేగాలతో ఆలోచిస్తారు .కొందరు లాజిక్ తో ఆలోచిస్తారు .కొందరు భవిష్యత్తు ఫలితాలను ముందే ఊహిస్తారు. మరికొందరు కొత్త మార్గాలను కనిపెడతారు .ఈ విభిన్న ఆలోచన విధానాలను మోడ్స్ ఆఫ్ థింకింగ్ అని అంటాము. ఒక ఐడియా జీవితాన్ని మార్చేస్తుంది. సమస్య పెద్దది కాదు ఆలోచన విధానం చిన్నది కాబట్టి సరియైన సమయంలో సరైన ఆలోచన విధానం జీవితాలను ఒక్క అడుగు ముందు చాలా గొప్పగా ఉంచుతుంది అని తాతగారు విషయాన్ని ముగించారు.మధు అంత విన్న తరువాత భవిష్యత్ నిర్ణయాలు ఎలా తీసుకోవాలి అనేది స్పష్టత రావడంతో ఆనందం గా ఊపిరి పీల్చుకున్నాడు. తాతగారిని ఆలింగనం చేసుకున్నాడు. ఇద్దరూ సర్వేజనా సుఖినోభవంతు అనుకున్నారు.



భావన చింకా
కౌన్సెలింగ్ సైకాలజిస్ట్
అంబవరం సెంటర్ ఫర్ సైకలాజికల్ రీసెర్చ్ అండ్ వెల్బీయింగ్
అసోసియేషన్,విజయవాడ,ఆంధ్రప్రదేశ్

# ఖబర్దార్ ప్రతాప్ రెడ్డి..! నారా లోకేష్ బాబు గురించి అనుచితంగా మాట్లాడితే నీ ఇంటిని ముట్టడిస్తాం

**లోకేష్ బాబు గురించి మాట్లాడే స్థాయి నీది కాదు**

**అవును నా కావలి అభివృద్ధికై ఎవరినైనా అడ్డుకుంటా**

**రియల్టర్లు ఎవరో చేసిన తప్పుకు కొనుగోలుదారులు బలి కావాలా**

**మనీ స్కాం సుభాని బాధితులకు త్వరలో డబ్బులు పంపిణీ**

**మాజీ ఎమ్మెల్యేపై ఎమ్మెల్యే కృష్ణారెడ్డి కౌంటర్**



**కావలి,జూన్09.అక్షర టైమ్స్ :** కావలి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి ఇటీవల మీడియాతో మాట్లాడిన అంశాలపై కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఘాటుగా స్పందించారు. తమ నాయకుడు కాబోయే ముఖ్యమంత్రి నారా లోకేష్ గురించి మరొకసారి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడితే మీ ఇంటిని ముట్టడిస్తానని కావాలి శాసనసభ్యులు డివి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. లోకేష్ ను విమర్శించే స్తాయి ప్రతాప్ కుమార్ రెడ్డికి లేదని ఘాటుగా స్పందించారు. మంగళవారం టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే డివి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. అవును నా కావలి నియోజకవర్గం అభివృద్ధికై ఎవరైనా అడ్డుకుంటాము అంటే చూస్తూ ఊరుకోమని, ఎవరో చేసిన తప్పుకు నేడు ప్లాట్లు పై విజిలెన్స్ దాడులతో కొనుగోలు దారులు బలి అవుతుంటే చూస్తూ ఊరు కోనని, ఎంతటి వారినైనా అడ్డుకొని ప్రజలకు న్యాయం చేస్తానని కావలి శాసనసభ్యులు డివికృష్ణారెడ్డి పేర్కొన్నారు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు రెండువేల ఎకరాలు వెంచర్లు వేసి ఆ నాడు రియల్టర్ల నుండి కమిషన్లు పుచ్చుకున్న నాటి ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి, వెంచర్లు వేసిన వారు అందరూ నేడు బాగున్నారు, కానీ విజిలెన్స్ తనిఖీల్లో భాగంగా ప్లాట్లు కొన్న మధ్యతరగతి, పేదవారు నష్టపోవాల్సిన అవసరం ఎందుకు అని వారికి న్యాయం చేసే విధంగా నిలుస్తానని, అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలి తప్ప, కొనుగోలుదారులకు నష్టం జరిగితే అడ్డుకుంటానన్నారు. పోతే మోసం చేసే దొంగలు ఏ ప్రాంతాల్లో మోసం చేయాలో వెతుక్కుంటూ వచ్చి ఆ ప్రాంతంలో ప్రజలను మోసం చేస్తారని, ఆ కోవకు చెందిన సుభాని అనే వ్యక్తి నాలుగు రాష్ట్రాలు దాటి వైసిపి ప్రభుత్వం లో కావలికి వచ్చి ఆనాటి ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డికి తెలియజేసి, అతని సలహాతోనే మనీ స్కాం ను కావలి ముసునూరులో ప్రారంభించి, ప్రజలను మోసం చేశారని విమర్శలు చేశారు. అందులో పెద్దసంఖ్యలో పోలీసు , ఆయా ప్రభుత్వ అధికారులు, పేదలు ఉన్నారన్నారు. సుభాని ఇంటికి రోడ్డు వేసింది కూడా వైసిపి ప్రభుత్వంలోనే కదా అని ప్రశ్నించారు. ఆ మని స్కీం బాధితులకు త్వరలోనే నగదు పంపిణీ కూడా చేయబోతున్నామని గుర్తు చేశారు. కావలి ప్రశాంతంగా ఉన్న ప్రాంతమని అట్టి కావాలని స్వార్ధపూరిత నీ రాజకీయాల కోసం అల్లర్లతో కూడిన అరాచకాలు సృష్టించాలని చూస్తే ఒప్పుకునే ప్రసక్తే లేదని, ఎంతటి వారినైనా క్షమించేది లేదని అన్నారు. కావలి నాది.. నా కావలిని నేను కాపాడుతూ అభివృద్ధి చేసి చూపుతానని, సహకరించగలిగితే మంచిదని లేదంటే అరాచకాలు సృష్టిస్తే ఎంతటి వారినైనా ఎదుర్కొని కావలి నుంచి తరమడం జరుగుతుందన్నారు. జూన్ 4వ తేదీకి ఎమ్మెల్యేగా తాను బాధ్యతలు చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఎంతటి అభివృద్ధిని చేసి చూపాను అనేది కావలి ప్రజలు గమనిస్తున్నారన్నారు. నా మనస్సాక్షికి, నేను నమ్మిన దైవానికి, నాకు నచ్చిన టిడిపి పార్టీకి, ఫ్రెంట్ ఆలోచనలకు కావలి ప్రజల కు అనుగుణంగా పనిచేయటమే తన కర్తవ్యం అని తెలిపారు. ఇటీవల అమృత పథకం .2, యు.ఐ.డి.ఎఫ్ ద్వారా 43 కోట్లతో పనులు ప్రారంభిస్తున్నప్పుడు గతంలో జరిగిన అవినీతిని వెలికి తీసి చూపటం సహించుకోలేని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి తాను చేసిన అవినీతిని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేయడం దౌర్భాగ్యం అన్నారు. అవినీతికి గుడ్డలు వేస్తే ఎలా ఉంటుందో ప్రతాప్ కుమార్ రెడ్డి ని చూస్తే తెలుస్తుందని ఎద్దేవ చేశారు. ఏదో తాగిన మత్తులో ఉంటూ ప్రతాప్ కుమార్ రెడ్డి, తన అనుచరులు రంకెలు వేస్తూ అర్థం లేని మాటలతో రెచ్చిపోవడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రతాప్ రెడ్డి మాట్లాడటం చూస్తుంటే ఆయనలో ఉన్న ఆవేశాన్ని బట్టి మైండ్ దొబ్బేసిందేమో అనే అనుమానం వస్తుందన్నారు. నారా లోకేష్ గురించి మాట్లాడే స్థాయి ప్రతాప్ కుమార్ రెడ్డికి లేదని, వారి పంచన చేరీ టిడిపి టికెట్ పొందాలి అని ఆలోచన నీలో ఒకప్పుడు ఉన్నదానిని గుర్తు చేసుకోవాలన్నారు. ఆయన కావలిలో చేసిన పాదయాత్ర కే లోకేష్ కాళీ దుమ్ముతో నీవు 30 వేల ఓట్లతో ఓడిపోయావ్ అన్న నిజాన్ని తట్టుకోలేక కల్లు తాగిన కోతిలా మాట్లాడటం ప్రజలు గమనిస్తున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జువ్వల దీన్నే వచ్చినప్పుడు హెలిపాడ్ వద్దనే నీకు చివాట్లు పెట్టిన సంగతి మరిచిపోయావా అని గుర్తు చేశారు. నీవు నూతనంగా ప్రారంభిస్తున్న స్కూలుకి బుడమగుంట చెరువు నుంచి గ్రావెల్ ఎలా తోలించుకున్నావు, పర్మిషన్ తీసుకున్నావా ఒకసారి ఆలోచించుకుని కావలి ప్రజలు గ్రావెల్ మట్టి తోలుకుంటుంటే నీకు ఎందుకు అంత అక్కస్సు అని ప్రశ్నించారు. ఒక రూపాయి కట్టి మట్టి ఎత్తుకోవాలని గవర్నమెంట్ జీవో ఇచ్చిందని తెలుసుకొని మాట్లాడాలన్నారు. గతం కంటే ప్రస్తుతం అభివృద్ధి ఎలా ఉందో కృష్ణారెడ్డి పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం అయిందని, మంచి అభిప్రాయం ఉంది అనేది ప్రతాపరెడ్డి గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు టిడిపి సీనియర్ నాయకులు గుంటుపల్లి రాజకుమార్ చౌదరి, కండ్లగుంట మధుబాబు నాయుడు, తటవర్తి రమేష్, తటవర్తి వాసు, దావులూరు దేవకుమార్, ఆరా మస్తాన్, జంపాని ప్రసాద్, వల్లేరు కిరణ్, చక్రి, గోచిపాతల సంజయ్, కమల్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# అభయ ఆంజనేయస్వామి ఆలయం అభివృద్ధికి కృషి చేస్తా

**సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి**



**పొదలకూరు, జూన్09. అక్షర టైమ్స్:-రిపోర్టర్ ఆనంద్ :** పొదలకూరు పట్టణంలోని మారుతీనగర్లో కొలువైవున్న వీర అభయ ఆంజనే యస్వామి ఆలయంలో మంగళవారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు జరిపారు. హనుమాన్ జయంతి అనంతర వారోత్సవాల్లో బాగంగా మంగళవారం రెడ్డి జన సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఆయనకు ఘన స్వాగతం పలికి, వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి భక్తులతో కలిసి దర్శనం చేసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని ఆంజనేయస్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. భూ వివాదాలు, భూ కుంభకోణాల వంటి సమస్యలు పరిష్కారమై, పేదలకు న్యాయం జరిగేలా పనిచేసేందుకు తనకు మరింత శక్తి, సంకల్పం ప్రసాదించాలని స్వామివారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు.దేవాలయ పునర్నిర్మాణానికి కమిటీ సభ్యులు ముందుకు వస్తే కామన్ గుడ్ ఫండ్ కింద నిధులు విడుదల చేయిస్తానని, ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో పొదలకూరు పీఏసీఎస్ చైర్మన్ తలచీరు మస్తాన్ బాబు, పట్టణ టిడిపి అధ్యక్షుడు బొద్దులూరు మల్లికార్జున్ నాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షుడు వెన్నపూస రాజశేఖర్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, మండల టిడిపి నాయకులు ఆదాల మురళి రెడ్డి,అన్నలూరు చెన్న కృష్ణమ నాయుడు, వెంపులూరు అరుణ, ఆదాల సుగుణమ్మ,రెడ్డి జనసేవా సంఘం ప్రతినిధులు,భక్తులు పాల్గొన్నారు.



# ఆర్థిక నేరాలకు కేరాఫ్ తెలంగాణ

**దేశంలోనే మొదటి స్థానం**

**రాష్ట్రంలో రోజురోజుకు దూసుకుపోతున్న నేరాల సంఖ్య**

**క్రైమ్‌రేట్ విషయంలో మిగతా రాష్ట్రాలకు అందనంత దూరంలో తెలంగాణ రాష్ట్రం**

**జాతీయ నేర నమోదు సంస్థ నివేదిక వెల్లడి**




2022లో 26,321, 2023లో 26,881, 2024లో 39,127. రాష్ట్రంలో ఆర్థిక నేరాల సంఖ్య రోజురోజుకూ ఎలా పెరిగిపోతుందో ఈ గణాంకాలను చూస్తే అర్థమైపోతుంది. ఈ తరహా కేసుల్లో మన రాష్ట్రం మొదటి స్థానంలో ఉండటమే కాక, ఈ తరహా కేసుల క్రైమ్‌రేట్ విషయంలో మిగతా రాష్ట్రాలకు అందనంత దూరంలో తెలంగాణ ఉండటం విస్తుగొలుపుతోంది. జాతీయ నేర నమోదు సంస్థ తాజాగా విడుదల చేసిన నివేదికలో ఈ విషయం వెల్లడైంది.భూ వివాదాలు ముఖ్యంగా హైదరాబాద్ శివార్లలో స్థలాల ధరలకు రెక్కలు రావడంతో ఫోర్జరీలు, మోసాలు పెరగడం వంటివి జరుగుతున్నాయి.బ్యాక్‌డోర్ ఎంట్రీ పేరిట సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలిప్పిస్తామని ఐటీ స్టార్టప్ కంపెనీలు వసూళ్లకు పాల్పడి బోర్డు తిప్పేయడం.నకిలీ క్రిప్టో కరెన్సీ ట్రేడింగ్, మల్టీ లెవల్ మార్కెటింగ్, అధిక వడ్డీ ఇస్తామంటూ ఆశ చూపి డబ్బులు కాజేయడం వంటివి చేస్తున్నారు.ప్రతి లక్ష జనాభాను పరిగణనలోకి తీసుకొని ఎన్ని నేరాలు జరిగాయనే దాని ఆధారంగా క్రైమ్‌రేట్‌ను లెక్కిస్తారు. ఆర్థిక నేరాల్లో జాతీయ సగటు 15.3గా తేలింది. ఇందులో తెలంగాణ క్రైమ్ రేట్ ఏకంగా 102.1 కావడం గమనార్హం. రెండోస్థానంలో ఉన్న కేరళది 36.8 కావడంతో తెలంగాణలో ఆర్థిక నేరాలు ఏ స్థాయిలో జరుగుతున్నాయో తెలుసుకోవచ్చు.2024లో దేశవ్యాప్తంగా ఆర్థిక మోసాలకు సంబంధించి 2,08,371 కేసులు నమోదైతే, తెలంగాణలో అత్యధికంగా 39,127 కేసులు నమోదయ్యాయి. ఇందులో ఫోర్జరీ, ఛీటింగ్, ఫ్రాడ్ కింద ఏకంగా 38,312 కేసులు నమోదవగా, వీటిలో రూ.10 లక్షల్లోపు నష్టపోయిన వారే భారీగా ఉన్నారు.ఆర్థిక నేరాలపై నమోదవుతున్న కేసుల్లో అభియోగపత్రాల దాఖలులో జాతీయ సగటు 53.1 కాగా, తెలంగాణది 39.8 కావడం గమనార్హం.తెలంగాణలో 2024లో 2,246 మందిపై అభియోగాలు రుజువు కావడంతో న్యాయస్థానాలు శిక్షలు ఖరారు చేశాయి. ఈ సమయంలో సాక్ష్యాధారాలు బలంగా లేకపోవడంతో 3,691 మందిపై న్యాయస్థానాలు కేసుల్ని కొట్టివేశాయి.నగరంలో నేపాలీ చోరీలే ఎక్కువ : ఇళ్లలో పని మనుషులుగా చేరి నేరాలకు పాల్పడుతున్న కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఇలాంటి వారి వివరాలన్నీ సేకరించి భద్రపరచాలని డీజీపీ సీవీ ఆనంద్ పోలీసులను ఆదేశించారు. సీఐడీ విభాగం బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై చర్చించారు. వచ్చే అక్టోబరులో మహిళా పోలీసు కాన్ఫరెన్స్, నవంబరులో పోలీస్ రీట్రీట్ నిర్వహించాలని నిర్ణయించారు. శాంతిభద్రతలు, క్షేత్రస్థాయి విధుల్లో మహిళా పోలీసులకు మరిన్ని అవకాశాలు కల్పించాలని డీజీపీ సూచించారు.దేశవ్యాప్తంగా ఏడాదికి లక్షల మంది సైబర్ నేరగాళ్ల మాయాజాలంలో చిక్కుతుంటే, హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోనే 30వేల ఫిర్యాదులు నమోదవుతున్నాయి. రోజూ సగటున రూ.కోటి నేరగాళ్ల పరం అవుతుండటమే కాదు. ఆ సొమ్ము సరిహద్దులు దాటిపోతుండటం దేశ ఆర్థిక భద్రతకు సవాలుగా నిలుస్తోంది. ఈ డబ్బులు డ్రగ్స్ అక్రమ రవాణా, ఉగ్రవాదం వంటి కార్యకలాపాలకు ఇంధనంగా మారుతుండటం జాతీయ భద్రతకు పెను ముప్పుగా పరిణమిస్తోంది. మరోవైపు ఈ అధిక క్రైమ్‌రేట్‌లో చాలా మంది చదువుకున్న యువకులే సైబర్ నేరాల బారినపడుతున్నారు. ఎంత అవగాహన కల్పించనప్పటికీ ఇంకా సైబర్ నేరాల బారినపడుతూనే ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రోజు సుమారు 2400 మంది 1930 నంబరును సంప్రదిస్తున్నట్లు ఉన్నతాధికారులు చెబుతున్నారు.స్టేషన్లో నమోదయ్యే కేసులకు సంబంధించిన వివరాలన్నీ ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో క్రోడీకరించాలని డీజీపీ సీవీ ఆనంద్ రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌లకు సూచించారు. పోలీసు శాఖలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగానికి సంబంధించి డీజీపీ సీవీ ఆనంద్ ఇటీవల రాష్ట్రంలోని జిల్లాల ఎస్పీలు, కమిషనర్లు, ఎస్‌హెచ్‌ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

# యాంత్రిక లోపమా నాసిరకం ముడిసరుకా స్టీల్‌ప్లాంట్ ప్రమాదంపై వెల్లువెత్తుతున్న అనుమానాలు

**విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదానికి కారణాలపై అన్వేషణ**

**యాంత్రిక లోపంగానే కాకుండా రసాయన మార్పుల కోణం కూడా భాగమేనా**



విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లోని స్టీల్ మెల్టింగ్ షాప్-1 యూనిట్‌లో సంభవి ంచిన భారీ పేలుడు పారిశ్రా మిక వర్గాలను తీవ్ర దిగ్భ్రాం తికి గురిచేసింది. 70 నుంచి 80 అడుగుల వ్యాసార్థ ంలో కరిగిన ద్రవ ఉక్కు ఒక్కసారిగా అగ్నిపర్ వతంలా బయటకు చిమ్మడం ఈ ప్రమాదం తీవ్రతకు అద్దం పడుతోంది.సోమవారం సాయంత్రం, కన్వర్టర్ ప్రక్రియ ముగిసిన తర్వాత ద్రవ ఉక్కుతో నిండిన లాడిల్-19ని కాస్టింగ్ మెషిన్-2 వైపు తరలించడానికి షిఫ్ట్ ఇన్‌చార్జ్ అనుమతి ఇచ్చారు. అయితే కంటిన్యూయస్ కాస్టింగ్ మెషిన్ వద్దకు చేరుకున్నాక, ఉక్కును బయటకు విడుదల చేయాల్సిన 'స్లైడింగ్ గేట్' సకాలంలో తెరుచుకోకపోవడమే ఈ విపత్తుకు ప్రధాన కారణంగా అనుమానిస్తున్నారు. గేట్ జామ్ అవ్వడం వల్ల లాడిల్ లోపల విపరీతమైన పీడనం పెరిగి, అది ఒక్కసారిగా పేలిపోయి ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు.సాధారణంగా ఉక్కు కర్మాగారాల్లో లాడిల్ పేలుళ్లకు తేమ లేదా నీటి చుక్కలు ప్రధాన శత్రువులుగా ఉంటాయి. లాడిల్ లోపల స్వల్పంగా నీరు ఉన్నా, 1600 డిగ్రీల సెల్సియస్ పైగా ఉష్ణోగ్రత ఉండే ద్రవ ఉక్కు పడగానే అది క్షణాల్లో ఆవిరిగా మారి పేలుడుకు దారితీస్తుంది. కానీ, ఈ నిర్దిష్ట ప్రమాదం ఉక్కు పోసే ప్రారంభ ప్రదేశంలో కాకుండా, కాస్టింగ్ మెషిన్ వద్దకు తరలించిన తర్వాత జరిగింది. కాబట్టి ఈ ప్రమాదానికి నీరు కారణం కాదనే నిర్ధారణకు వస్తున్నారు.ఈ ప్రమాదాన్ని కేవలం యాంత్రిక లోపంగానే కాకుండా ఉక్కు తయారీ ప్రక్రియలోని రసాయన మార్పుల కోణంలో కూడా పరిశీలించాల్సి ఉందిఅల్యూమినియం ఇంగోట్ల నాణ్యత లోపం: కరిగిన ఉక్కులో అనవసర వాయువులను తొలగించడానికి అల్యూమినియం ఇంగోట్లను కలుపుతారు. ఒకవేళ వాడిన అల్యూమినియం పరిమాణం తక్కువగా ఉన్నా, లేదా అది నాసిరకం నాణ్యతతో కూడుకున్నదైనా వాయువులు పూర్తిగా తొలగిపోవు.సరికాని మిశ్రమానుపాతాలు: స్టీల్ తయారీలో ఫెర్రోఅలాయ్స్, అల్యూమినియం వంటివి ఖచ్చితమైన నిష్పత్తిలో కలపాలి. ఇందులో ఏ చిన్న తేడా వచ్చినా రసాయన సమతుల్యత దెబ్బతింటుంది.ఒకవేళ డీగ్యాసింగ్ ప్రక్రియ సరిగ్గా జరగకపోతే, ద్రవ ఉక్కు వేగంగా ప్రవహించే సమయంలో లోపల వాయువులు బందీ అవుతాయి. ఇవి బయటకు రావడానికి దారి లేక స్లైడింగ్ గేట్ కూడా మూసుకుపోవడంతో లాడిల్‌పై తీవ్రమైన ఒత్తిడి పడి బాంబులా పేలిపోయే అవకాశం ఉంది.బ్లాస్ట్ ఫర్నేస్ నుంచి వచ్చే వేడి లోహాన్ని కన్వర్టర్‌లోకి పంపి ఆక్సిజన్ ఊదడం ద్వారా కార్బన్, సిలికాన్, మాంగనీస్ వంటి మూలకాలను తొలగించే ప్రక్రియ నుంచి ఆర్గాన్ రిన్సింగ్ స్టేషన్‌లో నైట్రోజన్, ఆర్గాన్ గ్యాస్‌లతో ఉష్ణోగ్రతను క్రమబద్ధీకరించే వరకు ప్రతి దశను క్షుణ్ణంగా తనిఖీ చేయాల్సి ఉంది. ఈ ప్రమాదం వెనుక కార్మిక నిర్లక్ష్యం ఉందా, సాంకేతిక వైఫల్యం ఉందా లేదా ముడిసరుకు నాణ్యతా లోపాలు ఉన్నాయా అనే విషయాలు సమగ్ర విచారణ తర్వాతే పూర్తిస్థాయిలో వెలుగులోకి రానున్నాయి.



# హైదరాబాద్‌లో మరో భారీ చోరీకి పాల్పడిన నేపాలీ ముఠా

**కిలో బంగారు నగలు, వజ్రాల అపహరణ**

**గచ్చిబౌలి హిల్ రిడ్జ్ విల్లాలో ఉంటున్న వ్యాపారి ఇంట్లో చోరీ**

**సుమారు కిలో బంగారు నగలు, వజ్రాలు ఎత్తుకెళ్లిన నేపాల్ ముఠా**

**ఇంట్లో సీసీటీవీ ఫుటేజ్ పరిశీలిస్తున్న పోలీసులు**




రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో మరో నేపాలీ ముఠా భారీ చోరీకి పాల్పడటం కలకలం రేపింది. గచ్చిబౌలిలోని హిల్ రిడ్జ్ విల్లాస్‌లో నివాసం ఉంటున్న వ్యాపారవేత్త పని మీద కుటుంబంతో ముంబయి వెళ్లి తిరిగి వచ్చేసరికి ఆయన ఇంట్లో పని చేసే నేపాలీ దంపతులు దొంగతనం చేసి పరారైనట్లు బయటపడింది. ఆదివారం అర్ధరాత్రి చోరీ జరగగా, ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. నేపాలీ దంపతులు నెల రోజుల కిందట వ్యాపారి ఇంట్లో పనికి కుదిరారు. ఇటీవల వ్యాపారి కుటుంబంతో కలిసి ముంబయి వెళ్లగా, తిరిగొచ్చే సరికి నేపాలీ దంపతులు కనిపించలేదు. అయితే ఇంటి తాళాలు పగులగొట్టి లేకపోవడంతో మొదట దంపతులు చెప్పకుండా వెళ్లిపోయి ఉంటారని వ్యాపారి భావించాడు.తర్వాత పూజ గదిలో విగ్రహానికి ఉన్న బంగారు గొలుసుతో పాటు ఇంట్లోని మరికొన్ని ఆభరణాలు మాయమైనట్లు ఆలస్యంగా గుర్తించాడు. కిలో బంగారంతో పాటు విలువైన వజ్రాలు అపహరణకు గురైనట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీసీటీవీ కెమెరాలను పరిశీలించిన పోలీసులు, నేపాలీ దంపతులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా నేపాల్‌కు చెందిన వారిని పని మనుషులుగా ఏర్పాటు చేసుకోవద్దని పోలీసులు ఎన్నిసార్లు చెప్పినప్పటికీ, కొందరు పట్టించుకోకపోవడంతో ఈ తరహా చోరీలు జరుగుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి.నిందితుల కోసం ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసిన గచ్చిబౌలి పోలీసులు, ఉత్తరాఖండ్-ఉత్తర్‌ప్రదేశ్ సరిహద్దులో ముగ్గురు అనుమానితులను పట్టుకున్నారు. చోరీకి పాల్పడిన నిందితులు ఉత్తరాఖండ్ మీదుగా బస్సులో ప్రయాణిస్తున్నట్లు తెలంగాణ పోలీసులకు తెలిసింది. ఈ మేరకు హైదరాబాద్ పోలీసులు అందించిన సమాచారం మేరకు ఉత్తరాఖండ్‌లోని రుద్రపూర్ పోలీసులు, ఉత్తరప్రదేశ్ పోలీసులతో కలిసి నిందితుల కోసం సోమవారం రాత్రి సంయుక్త ఆపరేషన్ నిర్వహించారు. ఉత్తరాఖండ్‌లోని ఉధమ్‌సింగ్ నగర్ ఎస్-ఎస్పీ అజయ్ గణపతి స్వయంగా రంగంలోకి దిగారు. ఈ ఆపరేషన్‌లో పారామిలిటరీ దళాలు, ఉత్తరాఖండ్ పోలీసులు, ఉత్తరప్రదేశ్ పోలీసులతో కూడిన సంయుక్త బృందం పాల్గొంది.నిందితులు బస్సులో వస్తుండటంతో ఎస్ఎస్పీ అజయ్ గణపతి పోలీస్ బలగాలతో రుద్రపూర్ రోడ్‌వేస్ బస్ స్టేషన్‌కు చేరుకున్నారు. అయితే అప్పటికే అనుమానితులు ప్రయాణిస్తున్న బస్సు అక్కడి నుండి బయలుదేరి, ఉత్తరప్రదేశ్ సరిహద్దులోకి ప్రవేశించే దశలో ఉంది. పరిస్థితి తీవ్రతను గుర్తించి, వెంటనే ఉత్తరప్రదేశ్ పోలీసులను అప్రమత్తం చేశారు. ఆ తర్వాత రెండు రాష్ట్రాల సంయుక్త బృందం సరిహద్దు ప్రాంతంలో విస్తృత గాలింపు చర్యలు చేపట్టింది. ఎస్ఎస్పీ అజయ్ గణపతి స్వయంగా ఆ వాహనాన్ని వెంబడించి, బిలాస్‌పూర్-రాంపూర్ హైవేపై నారాయణ్ హాస్పిటల్ దాటిన తర్వాత బస్సును అడ్డుకున్నారు.బస్సులో జరిపిన తనిఖీలో తెలంగాణ పోలీసులు అందించిన సమాచారం ఆధారంగా ఇద్దరు మహిళలు, ఒక యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.కోట్ల విలువైన చోరీ సొత్తు (ఆభరణాలు) స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక అంచనాల ప్రకారం, స్వాధీనం చేసుకున్న ఆభరణాల విలువ సుమారు రూ.5 కోట్లు ఉంటుందని సమాచారం. ప్రస్తుతం అదుపులోకి తీసుకున్న ముగ్గురు వ్యక్తులను హైదరాబాద్‌కు తరలిస్తున్నారు.

# విదేశీ పనిమనుషులపై తెలంగాణ పోలీసుల నిఘా

**ప్రత్యేక డేటాబేస్ తయారీకి ఆదేశాలు**

**రాష్ట్రంలోని విదేశీ పనిమనుషుల వివరాలు సేకరించాలని తెలంగాణ పోలీసుల నిర్ణయం**

**ముఖ్యంగా నేపాల్‌కు చెందిన వారిపై ప్రత్యేకంగా దృష్టి**

**ఇటీవల పెరిగిన నేరాల నేపథ్యంలో డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశాలు**

**హైదరాబాద్‌లో రిటైర్డ్ ఐపీఎస్ అధికారి భార్య హత్యతో అప్రమత్తం**

**'మీ సురక్ష' కింద ఇప్పటికే 1200 మందికి పైగా నేపాలీల నమోదు**




తెలంగాణలో నేపాల్ సహా ఇతర దేశాల నుంచి వచ్చి గృహ కార్మికులుగా పనిచేస్తున్న వారిపై రాష్ట్ర పోలీసులు నిఘా పెంచారు. ముఖ్యంగా నేపాలీ పనిమనుషుల వివరాలతో కూడిన సమగ్ర డేటాబేస్‌ను రూపొందించాలని డీజీపీ సీవీ ఆనంద్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇటీవల కాలంలో నేపాల్‌కు చెందిన కొందరు పనిమనుషులు వరుస నేరాలకు పాల్పడుతున్న నేపథ్యంలో, భద్రతను పటిష్ఠం చేసేందుకు పోలీస్ యంత్రాంగం ఈ నిర్ణయం తీసుకుంది.ఇటీవల జరిగిన ఉన్నతాధికారుల సమీక్షా సమావేశంలో డీజీపీ ఈ మేరకు కీలక ఆదేశాలు జారీ చేశారు. గత నెలలో హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో నివాసం ఉంటున్న ఓ విశ్రాంత ఐపీఎస్ అధికారి భార్యను హత్య చేసి, నగదు, ఆభరణాలతో పరారైన కేసులో నేపాలీ పనిమనిషి, ఆమె సహచరుల ప్రమేయం ఉన్నట్లు తేలింది. మరో ఉదంతంలో, నేపాలీ దంపతులు యజమానులకు మత్తుమందు ఇచ్చి విలువైన వస్తువులను దోచుకెళ్లారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.రాష్ట్రంలో ఇప్పటికే 'మీ సురక్ష' కార్యక్రమం ద్వారా 39,000 మందికి పైగా గృహ కార్మికుల వివరాలను సేకరించగా, వారిలో దాదాపు 1,200 మంది నేపాల్‌కు చెందిన వారు ఉన్నట్లు గుర్తించారు. విదేశీ పనిమనుషుల నివాస, ఉపాధి వివరాలను పక్కాగా నమోదు చేయడం ద్వారా వారి కదలికలను నిరంతరం పర్యవేక్షించడం సులభమవుతుందని డీజీపీ అభిప్రాయపడ్డారు. డేటా ఆధారిత పోలీసింగ్‌ను బలోపేతం చేసే చర్యల్లో భాగంగా ఈ డేటాబేస్‌ను సిద్ధం చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఎవరైనా కొత్త వారిని పనిలో చేర్చుకునే ముందు, యజమానులు తప్పనిసరిగా వారి పూర్వాపరాలను పోలీసుల ద్వారా ధ్రువీకరించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

# ఊహించిన రీతిలో ఎదురైన మరణం

**వీకాఫ్ క్యాన్సిల్ చేసుకుని ఒకరు**

**షిఫ్ట్ మార్చుకొని మరొకరు**

**విశాఖ ఉక్కు పరిశ్రమలో జరిగిన ఉపద్రవానికి బలైన ఇద్దరు వ్యక్తులు**

**వీకాఫ్ రోజు డ్యూటీకెళ్లి అప్పలరాజు మృతి**


**షిఫ్ట్ మార్చుకుని డ్యూటీకెళ్లి భానుకుమార్ మృతి**





వీకాఫ్ క్యాన్సిల్ చేసుకుని ఒకరు. షిఫ్ట్ మార్చుకుని మరొకరు. ఇలా డ్యూటీకి వచ్చిన ఇద్దరు వ్యక్తులు విశాఖ ఉక్కు పరిశ్రమలో జరిగిన ఉపద్రవానికి బలైపోయారు. దీంతో వారి కుటుంబాలు తీవ్ర విషాదంలో మునిగిపోయాయి. మరోవైపు 20 ఏళ్లుగా స్టీల్ ప్లాంట్‌లో ఒప్పంద కార్మికుడిగా పనిచేస్తున్న మరో వ్యక్తి ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయారు.అగనంపూడి పరిధి దొంకాడ పునరావాస కాలనీకి చెందిన నక్కరాజు అప్పలరాజు ఎస్ఎంఎస్-1 విభాగంలో ఒప్పంద కార్మికుడిగా పని చేస్తున్నాడు. సోమవారం ఆయనది వారాంతపు సెలవు. సిబ్బంది కొరత ఉండడంతో విధులకు హాజరవ్వాలని అధికారులు కోరారు. దీంతో డ్యూటీకి వెళ్లి ప్రమాదంలో మృతిచెందాడు. మృతుడికి భార్య మణి, కుమారుడు దేవి వరప్రసాద్, కుమార్తె హేమశ్రీ ఉన్నారు.అగనంపూడిలోని శనివాడ కాలనీకి చెందిన గొంతిన భానుకుమార్ ఎస్ఎంఎస్-1లో టెక్నీషియన్. ఇతను సోమవారం సి షిఫ్టులో హాజరుకావాల్సి ఉంది. మరో ఉద్యోగితో మాట్లాడుకొని బి షిఫ్టులో వెళ్లాడు. ఊహించని విధంగా ప్రమాదంలో చనిపోయాడు. భానుకుమార్‌కు లావణ్యతో రెండేళ్ల క్రితమే వివాహం జరిగింది. వారికి నాలుగు నెలల కుమారుడు ఉన్నాడు.విశాఖ జిల్లా పెదగంట్యాడ రూరల్ మండలం జీవీఎంసీ 77వ వార్డు పరిధి మదీనాబాగ్ సమీప సత్తార్ కాలనీకి చెందిన నక్కా వెంకటరమణ స్వగ్రామం నక్కపల్లి. 30 ఏళ్ల క్రితం ఉపాధి నిమిత్తం మదీనాబాగ్ వచ్చి స్థిరపడ్డారు. 20 ఏళ్లుగా స్టీల్ ప్లాంట్‌లో ఒప్పంద కార్మికుడిగా పని చేస్తున్నారు. బి షిఫ్టులో విధులకు వెళ్లిన వెంకటరమణ ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు విలపిస్తున్నారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.విశాఖ ఉక్కు కర్మాగారంలో ప్రమాదం చోటు చేసుకుంది. సోమవారం స్టీల్ ప్లాంట్‌లోని ఎస్ఎంఎస్-2, ఎస్‌టీసీ-3 హీట్ ఎఫ్‌జీలో స్టీల్ మెటల్ లిక్విడ్ ల్యాడిల్ పేలడంతో ఉక్కు ద్రవం లీకై మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 8 మృతి చెందారు. పలువురు గాయపడ్డారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. 1,500 డిగ్రీల వేడితో స్టీల్ మెటల్ లిక్విడ్ ల్యాడిల్ ద్వారా ఉక్కు ద్రవాన్ని లిఫ్ట్ చేస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాదం సంభవించడంతో భయాందోళనకు గురైన కార్మికులు, ఉద్యోగులు బయటకు పరుగులు తీశారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని మంటలు ఆర్పేందుకు యత్నించారు. మృతులు ఉక్కు నగరానికి చెందిన మేనేజర్ గోల్డ్‌కుమార్, స్లైడ్ ఆపరేటర్ జి.వి. అప్పారావు, గాజువాకకు చెందిన స్టాండ్-3 కె.ప్రభాకరరావు, అగనంపూడికి చెందిన షిఫ్ట్ చేంజ్, స్టాండ్-1 గొంతెన భానుకుమార్, కాకానినగర్‌కు చెందిన సీపీఎం, స్టాండ్-4 ఎం.కృష్ణ నాగు, ఇస్లాంపేటకు చెందిన ఒప్పంద కార్మికుడు నక్కా వెంకటరమణ, అప్పన్న కాలనీకి చెందిన ఒప్పంద కార్మికుడు త్రినాథ్, ఒప్పంద కార్మికుడు నక్కరాజు అప్పలరాజుగా గుర్తించారు.

# ఇది మా ఇల్లు.. ఆర్సీబీపై విరాట్ కోహ్లీ భావోద్వేగ పోస్ట్



ఐపీఎల్ 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) తమ ఆధిపత్యాన్ని మరోసారి నిరూపించుకుంది. వరుసగా రెండోసారి టైటిల్ గెలుచుకుని చరిత్ర సృష్టించింది. మే 31న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన ఉత్కంఠభరితమైన ఫైనల్‌లో గుజరాత్ టైటాన్స్‌ను 5 వికెట్ల తేడాతో ఓడించి ఛాంపియన్‌గా నిలిచింది. ఈ విజయంతో ఐపీఎల్ చరిత్రలో వరుసగా రెండు టైటిళ్లు గెలిచిన మూడో జట్టుగా ఆర్సీబీ రికార్డులకెక్కింది.ఈ చారిత్రక విజయం తర్వాత జట్టు స్టార్ బ్యాటర్, కింగ్ విరాట్ కోహ్లీ సోషల్ మీడియాలో ఒక భావోద్వేగ సందేశాన్ని పంచుకున్నాడు. జట్టు ప్రయాణాన్ని, ఎదుర్కొన్న సవాళ్లను గుర్తుచేసుకుంటూ తన ఆనందాన్ని అభిమానులతో పంచుకున్నాడు. "నమ్మకంతో ఈ సీజన్‌ను ప్రారంభించాం. వరుస టైటిళ్లతో ముగించాం. ఈ జట్టు అన్ని భావోద్వేగాలను కలిసే ఎదుర్కొంది. ఎత్తుపల్లాలు, ఒత్తిడి, అడ్డంకులు అన్నింటినీ దాటాం. మాకు అండగా నిలిచిన అభిమానుల మద్దతు మరువలేనిది. ఈ ప్రదేశం మా సొంత ఇల్లులాంటిది కాబట్టి ఈ గెలుపు మరింత ప్రత్యేకం" అని కోహ్లీ తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో పేర్కొన్నాడు.రజత్ పాటిదార్ కెప్టెన్సీలోని ఆర్సీబీ ఫైనల్‌లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. లక్ష్య ఛేదనలో విరాట్ కోహ్లీ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 42 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్లతో అజేయంగా 75 పరుగులు చేసి జట్టును విజయతీరాలకు చేర్చాడు. గుజరాత్ బౌలర్లు చివర్లో వికెట్లు తీసి ఒత్తిడి పెంచినా కోహ్లీ తన అపార అనుభవాన్ని ఉపయోగించి మరో రెండు ఓవర్లు మిగిలి ఉండగానే జట్టుకు విజయాన్ని అందించాడు.ఈ సీజన్ మొత్తం విరాట్ కోహ్లీ అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించాడు. మొత్తం 675 పరుగులు సాధించి, తనదైన ముద్ర వేశాడు. అతని స్ట్రైక్ రేట్ 165.54గా ఉండటం విశేషం. ఇందులో ఒక సెంచరీ, ఐదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఆర్సీబీతో 19 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో, వరుసగా రెండు టైటిళ్లను గెలవడం కోహ్లీకి, జట్టు అభిమానులకు చిరస్మరణీయంగా నిలిచిపోతుంది.

# ఎల్‌పీజీ వినియోగదారులకు బిగ్ షాక్ సబ్సిడీ రీఫిల్స్ సంఖ్య భారీగా తగ్గింపు

వారికి ఇక నాలుగు సిలిండర్లకే సబ్సిడీమధ్యప్రాచ్యంలో (పశ్చిమ ఆసియా) కొనసాగుతున్న తీవ్ర సంక్షోభం కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో ఎల్‌పీజీ ధరలు నిరంతరం పెరుగుతుండటంతో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధాన మంత్రి ఉజ్జ్వల యోజన కింద లబ్ధిదారులకు ప్రభుత్వం ఏటా అందించే రాయితీ ఎల్‌పీజీ రీఫిల్‌ల సంఖ్యను 9 నుండి 4కు తగ్గించింది. పెట్రోలియం మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి ప్రవీణ్ ఖనూజా వెల్లడించిన వివరాల ప్రకారం.. ఉజ్వల వినియోగదారులకు ఏడాదికి మొదటి నాలుగు సిలిండర్లపై మాత్రమే ఒక్కో సిలిండర్‌కు రూ. 300 చొప్పున సబ్సిడీని పరిమితం చేశారు. ఈ అదనపు రాయితీ నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ (ఐడీ) అవుతుందని, దీని ద్వారా దేశంలోని 10.58 కోట్లకు పైగా కనెక్షన్లకు ప్రయోజనం చేకూరుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. చమురు మంత్రిత్వ శాఖ అధికారిక లెక్కల ప్రకారం.. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయంగా ఇంధన ధరలు మండిపోతుండటంతో, గృహ వినియోగ 14.2 కేజీల ఎల్‌పీజీ సిలిండర్ యొక్క వాస్తవ ధర రూ. 1,600 దాటింది. అయితే, సౌదీ సీపీ బెంచ్‌మార్క్ ఆధారంగా అసలు ధర రూ. 1,600 పైగా ఉన్నప్పటికీ, ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు (ావీజం) మార్కెట్లో ఒక్కో సిలిండర్‌పై రూ. 700 తక్కువ వసూలు చేస్తున్నాయి. దీనివల్ల సాధారణ వినియోగదారులు సైతం ప్రస్తుతం కేవలం రూ. 942 మాత్రమే చెల్లిస్తున్నారు. ఇటీవల గృహ వినియోగ గ్యాస్‌పై రూ. 29 పెంచినప్పటికీ, ఉజ్వలేతర (సాధారణ) వినియోగదారులకు సిలిండర్‌కు రూ. 700, అలాగే ఉజ్వల లబ్ధిదారులకు రూ. 1,000 చొప్పున పరోక్ష సబ్సిడీలు అందడం కొనసాగుతోందని అధికారులు వివరించారు. 0:05 ఈ రాయితీల లెక్కింపును పరిశీలిస్తే.. ఉజ్వల వినియోగదారులకు లభించే మొదటి 4 సిలిండర్ల ప్రభావవంతమైన ధర రూ. 642 గా ఉంటుంది, ఇది అంతర్జాతీయ వాస్తవ ధరపై సుమారు 60 శాతం తగ్గింపునకు సమానం. అదేవిధంగా, నాన్-పిఎమ్‌యువై (సాధారణ)



వినియోగదారులకు లభించే రూ. 942 ధర, అంతర్జాతీయ మార్కెట్ ధరపై సుమారు 45 శాతం తగ్గింపుతో లభిస్తోంది. ాశ్రీంశీ =ముఖ దేశ ఇంధన మార్కెట్‌లో మారుతున్న ట్రెండ్‌లు.. పెట్రోల్‌కు పెరుగుతున్న డిమాండ్.. మరి వినియోగం ఎందుకు తగ్గింది? ఒక వినియోగదారుడు ఉజ్వల పరిధిలోకి వచ్చినా, రాకపోయినా రూ. 1,600 ఖరీదు చేసే సిలిండర్‌ను రూ. 942 కే పొందుతున్నారంటే, అది చమురు సంస్థలు భరిస్తున్న పరోక్ష రాయితీనే అవుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీనికి తోడు ఉజ్వల వినియోగదారులకు లభించే రూ. 300 అదనపు సబ్సిడీతో కలిపి వారికి మొత్తంగా రూ. 1,000 ప్రయోజనం దక్కుతోంది. అయితే, ఈ భారీ సబ్సిడీల భారం చమురు మార్కెటింగ్ కంపెనీలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. అధికారిక గణాంకాల ప్రకారం, గత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి దేశీయ ఎల్‌పీజీపై చమురు సంస్థల సంచిత వసూళ్ల లోటు భారీగా పెరిగి రూ. 60,000 కోట్లకు చేరుకుంది. అంతకుముందు ఏడాది ఇది రూ. 41,338 కోట్లుగా మాత్రమే ఉండేది. ఈ భారీ లోటు నుండి కంపెనీలను ఆదుకోవడానికి కేంద్ర మంత్రివర్గం రూ. 30,000 కోట్ల నష్టపరిహార ప్యాకేజీని ఆమోదిం చింది. ఎల్‌పీజీతో పాటు డీజిల్‌పై లీటరుకు రూ. 30, పెట్రోల్‌పై లీటరుకు రూ. 6 చొప్పున ఆయిల్ కంపెనీలు తక్కువ వసూళ్లు చేస్తుండటంతో, వాటి రోజువారీ నష్టాలు ఏకంగా రూ. 600-700 కోట్లకు చేరుకున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. భారతదేశంలో ఎల్‌పీజీ అవసరాల కోసం ఉపయోగించే 50:50 ప్రొపేన్-బ్యూటేన్ మిశ్రమం యొక్క అంతర్జాతీయ ధరలను పరిశీలిస్తే, ఈ సంక్షోభం ప్రారంభం కాకముందు ఫిబ్రవరిలో ఎల్‌పీజీ సౌదీ కాంట్రాక్ట్ ధర (జూ) టన్నుకు సుమారు వి543 గా ఉండేది. అయితే, ఫిబ్రవరి చివరి వారంలో 'హోర్ముజ్ జలసంధి' మూసివేతకు గురికావడంతో మధ్యప్రాచ్య గల్ఫ్ దేశాల నుండి ఎగుమతులు నిలిచిపోయాయి. ఈ సరఫరా అంతరాయం తర్వాత ఏప్రిల్‌లో నిర్ణయించిన మొదటి కాంట్రాక్ట్ ధర ఏకంగా టన్నుకు వి775 కు పెరిగింది (ఇందులో ప్రొపేన్ ధర వి750, బ్యూటేన్ ధర వి800 గా ఉన్నాయి). తాజా అధికారిక డేటా ప్రకారం, జూన్ నెలలో ఈ ధర టన్నుకు వి790 కి మరింతగా పెరిగింది. ఈ విధంగా పశ్చిమ ఆసియా సంక్షోభానికి ముందున్న ఫిబ్రవరి నాటి పరిస్థితులతో పోలిస్తే, ప్రస్తుతం మిశ్రమ ఎల్‌పీజీ బెంచ్‌మార్క్ ధర అంతర్జాతీయంగా ఏకంగా 46 శాతం మేర పెరగడం గమనార్హం.

# నిఫ్టీ ఐటీ భారీ పతనం ఉద్యోగుల వేరియబుల్ పే

## ఆన్‌బోర్డింగ్‌పై తీవ్ర ప్రభావం మీరు ఏం చేయాలి

గ్లోబల్ మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడి పెరగడంతో జూన్ 8న నిఫ్టీ ఐటీ ఇండెక్స్ భారీగా పతనమైంది. ముఖ్యంగా టీసీఎస్ , ఇన్ఫోసిస్ వంటి దిగ్గజ టెక్ కంపెనీల షేర్లు గణనీయంగా పడిపోవడంతో ఇన్వెస్టర్లలో ఆందోళన మొదలైంది. మార్కెట్‌లో కనిపిస్తున్న ఈ ఒడిదుడుకులు కంపెనీల అంతర్గత నిర్ణయాలపై, ముఖ్యంగా వేరియబుల్ పే మరియు ఫ్రెషర్ల ఆన్‌బోర్డింగ్‌పై నేరుగా ప్రభావం చూపుతాయి. ఐటీ ఉద్యోగులు ఈ సమయంలో రాబోయే త్రైమాసిక ఫలితాలను నిశితంగా గమనిస్తూ ఉండటం అవసరం.అమెరికా మార్కెట్లలో కనిపిస్తున్న బలహీనతే భారత ఐటీ రంగంలో ఈ ఆకస్మిక పతనానికి ప్రధాన కారణం. అక్కడ వడ్డీ రేట్లు అధికంగా ఉండటంతో గ్లోబల్ క్లయింట్లు తమ ప్రాజెక్ట్ బడ్జెట్‌లను తగ్గించుకుంటున్నారు. దీనివల్ల భారతీయ ఐటీ సేవల సంస్థల ఆదాయ వృద్ధి మందగించే అవకాశం ఉంది. ఫలితంగా, కంపెనీలు తమ ఖర్చులను తగ్గించుకునే పనిలో పడ్డాయి, ఇది తరచుగా బోనస్‌ల కోతకు దారితీస్తుంది. స్థానిక మార్కెట్ కదలికలను అంచనా వేయడానికి ఇన్వెస్టర్లు అమెరికా టెక్ కంపెనీల సంపాదన వివరాలను ట్రాక్ చేయాల్సి ఉంటుంది.ఐటీ ఉద్యోగాలు, వేరియబుల్ పేపై నిఫ్టీ ఐటీ ప్రభావంప్రస్తుతం భారతీయ ఐటీ ఉద్యోగుల్లో ఉద్యోగ భద్రతపై ఆందోళన నెలకొంది. తమ ఆపరేటింగ్ మార్జిన్లను కాపాడుకోవడానికి చాలా కంపెనీలు వేరియబుల్ పే విభాగంలో కోతలు విధిస్తున్నాయి. ప్రాజెక్టుల రాక తగ్గడంతో 'బెంచ్'పై ఉన్న ఉద్యోగుల సంఖ్య పెరగడం కూడా రిస్క్‌గా మారింది. ఇలాంటి క్లిష్ట సమయంలో ఉద్యోగం కోల్పోకుండా ఉండాలంటే 'నిష్' టెక్నాలజీలపై పట్టు సాధించడం ఉత్తమం. మార్కెట్ ఒడిదుడుకులను తట్టుకోవాలంటే నిరంతరం కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడమే ఏకైక మార్గం.కంపెనీలు ఆన్‌బోర్డింగ్‌ను వాయిదా వేస్తుండటంతో ఫ్రెషర్లు తమ జాయినింగ్ డేట్స్ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత రిక్రూట్‌మెంట్ సైకిళ్లతో పోలిస్తే క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ కూడా గణనీయంగా తగ్గాయి. అయితే, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్



సెక్యూరిటీ వంటి ప్రత్యేక విభాగాల్లో నియామకాలు ఇంకా బలంగానే ఉన్నాయి. ముఖ్యంగా జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో నైపుణ్యం పెంచుకుంటే ఉద్యోగార్థులు ఇతరుల కంటే మెరుగైన అవకాశాలు పొందవచ్చు. ప్రస్తుతం ఈ రంగాలే కెరీర్ స్థిరత్వానికి, వృద్ధికి భరోసా ఇస్తున్నాయి.నిఫ్టీ ఐటీ ట్రెండ్స్.. భవిష్యత్తు ఎలా ఉండబోతోంది?ప్రధాన ఐటీ స్టాక్స్‌లో ఇటీవల కనిపిస్తున్న మార్పులను కింది పట్టికలో చూడవచ్చు. గ్లోబల్ మార్కెట్ల పతనం భారతీయ ఐటీ దిగ్గజాలపై ఎలాంటి ప్రభావం చూపిందో ఈ డేటా స్పష్టం చేస్తోంది. ఈ గణాంకాలను అర్థం చేసుకోవడం ద్వారా రాబోయే ఏడాదిలో జీతాల పెంపుమరియు శాలరీ ట్రెండ్స్‌ను అంచనా వేయవచ్చు.వచ్చే వారం రోజుల్లో రూపాయి విలువ మరియు అమెరికా క్లయింట్ల నుంచి వచ్చే అప్‌డేట్స్‌ను నిశితంగా గమనించాలి. ప్రస్తుత ఈ తిరోగమనం తాత్కాలికమా లేక దీర్ఘకాలికంగా ఉంటుందా అనేది ఈ అంశాలే నిర్ణయిస్తాయి. ఐటీ నిపుణులు ఇప్పుడు హైబ్రిడ్ వర్క్ పాలసీలకు మరియు ఏఐ టూల్స్‌కు అలవాటు పడటం తప్పనిసరి. ఈ మార్పుల పట్ల అప్రమత్తంగా ఉండటం వల్ల కెరీర్ మరియు పెట్టుబడుల విషయంలో సరైన నిర్ణయాలు తీసుకోవచ్చు. స్వల్పకాలిక అడ్డంకులు ఉన్నప్పటికీ, ఐటీ రంగం మళ్ళీ పుంజుకునే సత్తా కలిగి ఉంది.

# బంగారం ధరలు భారీగా తగ్గబోతున్నాయి



ఆందోళన కలిగిస్తున్న గత ట్రెండ్స్.. కొనుగోలుదారులకు కీలక హెచ్చరిక ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా బంగారం ధరలు అనేక హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. ఈ ఏడాది జనవరిలో సర్వకాలిక గరిష్ఠ స్థాయికి చేరుకున్న బంగారం ధరలు, ఆ తర్వాత అంతర్జాతీయ మార్కెట్లో గణనీయంగా తగ్గుతూ వచ్చాయి. అయినప్పటికీ, దేశీయంగా మాత్రం భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ ఇటీవల విడుదల చేసిన గోల్డ్ మార్కెట్ కామెంటరీ: హైకింగ్ అప్ ఎ వోల్కనో నివేదిక ప్రకారం.. ఈ ఏడాది మే నెలలో అంతర్జాతీయంగా ధరలు 1.4 శాతం తగ్గినప్పటికీ, భారతదేశంలో మాత్రం ధరలు 4.1 శాతం మేర బలంగా పెరగడం గమనార్హం. మే నెలాఖరు నాటికి అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర ఔన్సుకు వి4,546 వద్ద ముగిసింది. అంతర్జాతీయ ఒత్తిళ్ల నడుమ కూడా ఈ ఏడాది ఇప్పటివరకు భారత దేశీయ మార్కెట్లో బంగారం దాదాపు 20 శాతం మేర ఆకట్టుకునే రాబడులను అందించింది. పశ్చిమ ఆసియాలో (మధ్యప్రాచ్యం) రోజురోజుకూ పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు మరియు అంతర్జాతీయ బులియన్ మార్కెట్లలో నెలకొన్న తీవ్ర అస్థిరతల కారణంగానే భారతదేశంలో ధరలు ఈ విధంగా పెరిగాయి. దీనికి తోడు దేశీయంగా కొన్ని కీలక పరిణామాలు కూడా దీనిపై ప్రభావం చూపాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, దేశ ఆర్థిక ప్రయోజనాల దృష్ట్యా బంగారం కొనుగోళ్లను తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని పౌరులను కోరారు. ఈ విజ్ఞప్తితో పాటు విపరీతంగా పెరిగిన ధరల కారణంగా భారతదేశం, జపాన్, దక్షిణ కొరియా వంటి భౌతిక మార్కెట్లలో బంగారం డిమాండ్ కొంత మేర తగ్గింది. దేశ చెల్లింపుల బ్యాలెన్స్‌పై ఒత్తిడిని తగ్గించడానికి మరియు విచక్షణారహితంగా జరిగే దిగుమతులను అరికట్టడానికి ప్రభుత్వం బంగారంపై దిగుమతి సుంకాన్ని పెంచింది. ఈ సుంకాల పెంపు నేరుగా దేశీయ మార్కెట్ లో బంగారం ధర మరింత పెరగడానికి దారితీసింది. బంగారం ధరలు భారీగా తగ్గాయి.. ఈ రోజు తగ్గుదలతో పసిడి రేటు ఎంతకు దిగి వచ్చిందంటే.. జూన్ 8, సోమవారం ధరలు ఇవే.. బంగారం ధరల గత రెండు దశాబ్దాల చరిత్రను పరిశీలిస్తే, ధరలు గణనీయంగా పెరిగిన ప్రతిసారీ, దాని తర్వాత అంతే స్థాయిలో పెద్ద పతనం సంభవించడం ఒక చారిత్రక సరళిగా వస్తోంది. గత 2022 సెప్టెంబర్‌లో ప్రారంభమైన బంగారం రికార్డు స్థాయి ర్యాలీ, ఈ సంవత్సరం జనవరి 29న ఔన్సుకు వి5,594.82 వద్ద సర్వకాలిక గరిష్ఠ స్థాయిని తాకింది. ఈ సుదీర్ఘ కాలంలో బంగారం ఇన్వెస్టర్లకు సుమారు 245 శాతం అద్భుతమైన రాబడిని అందించడం విశేషం. అయితే, ఈ సర్వకాలిక గరిష్ఠ స్థాయిని తాకినప్పటి నుండి ధరల్లో క్రమంగా క్షీణత ప్రారంభమైంది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం తన గరిష్ఠ స్థాయి నుండి సుమారు 22 శాతం పడిపోయి, సోమవారం ఉదయం ఔన్సుకు వి4,368 వద్ద ట్రేడ్ అవుతోంది. ఈ చారిత్రక ధోరణి మరియు ప్రస్తుత పతన క్రమాన్ని బట్టి చూస్తే, భవిష్యత్తులో భారతదేశంలో కూడా బంగారం ధరలు మరింత తగ్గే అవకాశం ఉందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సాంకేతిక విశ్లేషణలు మరియు గత చరిత్ర ఆధారంగా, బంగారం ధరలు తిరిగి తమ దీర్ఘకాలిక పెరుగుదల పథంలోకి రావడానికి ముందు, రాబోయే నెలలు లేదా సంవత్సరాలలో మరికొన్ని గణనీయమైన పతనాలను చవిచూసే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# ఏటీఎంలలో డబ్బులు అయిపోయాయా

## చిన్న నగరాల్లో క్యాష్ కష్టాలు..

ఈ మధ్య కాలంలో మీరు మీ ఊర్లో లేదా చిన్న చిన్న టౌన్లలో ఏటీఎం నుంచి డబ్బులు తీయడానికి వెళ్ళినప్పుడు 'నో క్యాష్' అనే బోర్డులు చూశారా అవును, ప్రస్తుతం దేశంలోని చిన్న నగరాలు, పట్టణాల్లో కొన్ని ాావీ లలో నగదు కొరత సమస్య తలెత్తుతోంది. దీనిపై ఏటీఎం ఆపరేటర్ల ప్రతినిధి సంస్థ 'కాట్మి' ఆర్‌బీఐ దృష్టికి కొన్ని కీలక విషయాలను తీసుకెళ్లింది. అసలు దేశంలో కరెన్సీ కొరత ఉందా లేక బ్యాంకులు చేస్తున్న పొరపాటా సామాన్య ప్రజలపై దీని ప్రభావం ఎంత ఉంటుంది అనే పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం. మెట్రోలకే ఎక్కువ డబ్బులు.. చిన్న ఊర్లకు మొండిచేయా మన దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కి దేశవ్యాప్తంగా దాదాపు 65,000 ఏటీఎంలు ఉన్నాయి. అయితే, ఎస్బీఐ తన ఏటీఎంలలో సగానికి పైగా మెట్రో సిటీలలో ఉన్న వాటికే ఎక్కువ నగదును పంపిణీ చేస్తోందట. దీనివల్ల చిన్న పట్టణాలు లలో ఉండే ఏటీఎంలకు తగినంత నగదు అందడం లేదు. ఏటీఎం కంపెనీల సీఈఓల ప్రకారం.. మిగతా బ్యాంకులు ఈ సమస్యను మేనేజ్ చేస్తున్నప్పటికీ, ఎస్బీఐ మాత్రం ఈ విషయంలో వెనుకబడిపోయింది. పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే, గత నవంబర్ 2025 లో ఏటీఎంలకు కావాల్సిన క్యాష్ లో 80 శాతం సరఫరా జరిగితే, అది ఏప్రిల్ 2026 నాటికి కేవలం 57 శాతానికి పడిపోయింది. దీనివల్ల ఏటీఎంలు మూతపడి తమకు భారీగా నష్టాలు వస్తున్నాయని, బ్యాంకింగ్ రంగం తమకు రూ. 100 కోట్ల నష్టపరిహారం ఇవ్వాలని కాట్మి డిమాండ్ చేస్తోంది. దేశంలో డబ్బుల్లేవా ఆర్‌బీఐ గవర్నర్



ఏమంటున్నారు నిజానికి దేశంలో చలామణిలో ఉన్న కరెన్సీ చాలా ఎక్కువగానే ఉంది.

# మొబైల్ రీఛార్జ్ ధరల పెంపునకు రంగం సిద్ధం

## 15 శాతం పెరగనున్న టారిఫ్ ప్లాన్స్



దేశీయ టెలికాం రంగంలో గత కొన్నేళ్లుగా మొబైల్ రీఛార్జ్‌ల ధరలు నిరంతరం పెరుగుతున్నప్పటికీ, టెలికాం కంపెనీలు ఇప్పటివరకు గణనీయమైన ఆదాయ వృద్ధిని సాధిస్తూ వచ్చాయి. అయితే, గతంలో చేసిన టారిఫ్ పెంపుల వల్ల లభించిన ఆర్థిక ప్రయోజనాలు ఇప్పుడు నెమ్మదిగా ముగింపునకు వస్తున్నాయి. ఈ తరుణంలో కంపెనీలు మళ్లీ రీఛార్జ్ ధరలను పెంచకపోతే, రాబోయే నెలల్లో వాటి ఆదాయ వృద్ధి సింగిల్ డిజిట్‌కు పరిమితమై మందగించే ప్రమాదం ఉందని మార్కెట్ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ మోతీలాల్ ఓస్వాల్ తాజా నివేదిక ప్రకారం, 2027 ఆర్థిక సంవత్సరంలో ప్రైవేట్ టెలికాం కంపెనీలు రెండంకెల ఆదాయ వృద్ధిని నమోదు చేయాలంటే కొత్త టారిఫ్‌ల పెంపు అనివార్యం కానుంది. ఈ ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలోనే ప్రైవేట్ టెలికాం కంపెనీలు స్మార్ట్‌ఫోన్ ప్లాన్ ధరలను సుమారు 15 శాతం మేర పెంచే అవకాశం ఉందని ఈ సంస్థ అంచనా వేస్తోంది. గడచిన 2026 ఆర్థిక సంవత్సరంలో ప్రైవేట్ టెలికాం కంపెనీల పరిస్థితి స్థిరంగా సాగింది. రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాల సంయుక్త వైర్‌లెస్ ఆదాయం దాదాపు 10 శాతం వృద్ధితో 2.7 లక్షల కోట్లకు చేరుకుంది. అయితే, ఈ వృద్ధి రేటు 2025 ఆర్థిక సంవత్సరంలో నమోదైన 13 శాతం వృద్ధి కంటే తక్కువగా ఉండటం గమనార్హం. గతంలో సగటు వినియోగదారు ఆదాయం పెరగడం వల్లే ఈ వృద్ధి సాధ్యమైంది. ముఖ్యంగా జూలై 2024లో జరిగిన టారిఫ్ పెంపు ప్రభావం ,మెరుగైన కస్టమర్ ప్రొఫైల్‌ల కారణంగా సగటు వినియోగదారు ఆదాయం సుమారు 8.5 శాతం పెరిగింది. చందాదారుల సంఖ్య పరంగా చూస్తే, 2026 ఆర్థిక సంవత్సరంలో మొబైల్ చందాదారుల సంఖ్య సుమారు 17 మిలియన్లు పెరిగినప్పటికీ, దేశంలో మొత్తం మొబైల్ వినియోగదారుల సంఖ్య మార్చి 2017 నాటి పాత గరిష్ఠ స్థాయిల కంటే తక్కువగానే ఉంది. గత కొన్నేళ్లుగా రీఛార్జ్ ప్లాన్‌ల ధరలు పెరగడం, కనీస రీఛార్జ్ పరిమితులు ఎక్కువ కావడంతో చాలా మంది అదనపు సిమ్ కార్డ్‌లను (మల్టిపుల్ సిమ్స్) వాడటం మానేశారు. ాశ్రీంశీ =ముఖ జియో యూజర్లకు షాక్: ఇకపై ఆ బెనిఫిట్స్ కావాలంటే ?349 రీఛార్జ్ తప్పనిసరి! కొత్త కస్టమర్లను ఆకర్షించడంలో రిలయన్స్ జియో 15 మిలియన్ల కొత్త మొబైల్ కస్టమర్లతో అగ్రస్థానంలో నిలవగా, భారతీ ఎయిర్‌టెల్ 11 మిలియన్ల కొత్త కస్టమర్లతో ఆ తర్వాతి స్థానంలో నిలిచింది. మరోవైపు వొడాఫోన్ ఐడియా పరిస్థితి మరింత క్షీణించి, ఈ ఏడాది దాదాపు 10 మిలియన్ల కస్టమర్లను కోల్పోయింది. దీంతో మార్కెట్ వాటాలో జియో 41.5 శాతానికి, ఎయిర్‌టెల్ 35 శాతానికి పైగా తమ పట్టును పెంచుకోగా, వొడాఫోన్ ఐడియా వాటా 15.7 శాతానికి పడిపోయింది. అయితే, మొత్తం చందాదారుల సంఖ్య పెద్దగా పెరగనప్పటికీ, డేటా వినియోగదారుల సంఖ్య మాత్రం 31 మిలియన్లు పెరిగి దాదాపు 890 మిలియన్లకు చేరుకుంది. ప్రస్తుతం ప్రైవేట్ టెలికాం కంపెనీల కస్టమర్లలో దాదాపు 87 శాతం మంది డేటా సేవలను ఉపయోగిస్తుండటం విశేషం. ఈ మార్పు వల్ల ఎయిర్‌టెల్ అత్యధికంగా లబ్ధి పొందింది, ఆ కంపెనీకి చెందిన చెల్లింపులు చేసే కస్టమర్లలో 80 శాతానికి పైగా డేటాను వాడుతున్నారు. దేశంలో 5+ సేవల విస్తరణ తర్వాత డేటా ట్రాఫిక్ సుమారు 29 శాతం పెరిగింది. ప్రస్తుతం ప్రతి కస్టమర్ సగటున నెలకు 34 +దీ కంటే ఎక్కువ డేటాను ఉపయోగిస్తున్నారు, ఇది గతంలో 27 +దీగా ఉండేది. అయినప్పటికీ, కంపెనీలు అందిస్తున్న ఉచిత ,అపరిమిత 5+ డేటా ఆఫర్ల కారణంగా ఈ పెరిగిన వినియోగాన్ని పూర్తిగా ఆదాయంగా మార్చుకోలేకపోతున్నాయి. జియో కస్టమర్లలో సగానికి పైగా ఇప్పుడు 5+ని ఉపయోగిస్తున్నందున, ఆ కంపెనీ ఉచిత ఆఫర్లను నిలిపివేసి ఎక్కువ డేటాను ఉపయోగించే వారి నుండి అదనపు ఆదాయాన్ని సంపాదించే వ్యూహాలను అమలు చేయాల్సి ఉంటుంది. 2027 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో అంచనా వేస్తున్న 15 శాతం టారిఫ్ పెంపు గనుక అమల్లోకి వస్తే, రోజుకు 1.5+దీ డేటా ఇచ్చే బేసిక్ స్మార్ట్‌ఫోన్ ప్లాన్ ధర ప్రతి 28 రోజులకు సుమారు రూ. 50 మేర పెరిగే అవకాశం ఉంది. దీనివల్ల కంపెనీల మొత్తం వైర్‌లెస్ ఆదాయం దాదాపు ?3 ట్రిలియన్లకు చేరుకుంటుంది. ప్రస్తుతం ద్రవ్యోల్బణం కారణంగా గృహ బడ్జెట్లపై ఒత్తిడి ఉన్నందున కంపెనీలు ఈ పెంపును కొంతకాలం వాయిదా వేసే అవకాశం కూడా ఉంది. అయినప్పటికీ, భవిష్యత్తులో టెలికాం రంగానికి బలమైన అవకాశాలు ఉన్నందున మోతీలాల్ ఓస్వాల్ బ్రోకరేజ్ సంస్థ భారతీ ఎయిర్‌టెల్, భారతీ హెక్సాకామ్ ,రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లను తమ ఫేవరెట్ ఎంపికలుగా పేర్కొంది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# గూగుల్ ఉద్యోగికే తప్పని అద్దె షాక్

## ట్రాఫిక్ అయినా భరిస్తా కానీ ఆ రెంట్ కట్టలేను బాబోయ్!




మన దేశపు సిలికాన్ వ్యాలీగా పిలవబడే బెంగళూరు లో ఐటీ ఉద్యోగం సంపాదించడం, అక్కడ సొంతంగా బతకడం ఒక కల అని చాలామంది అనుకుంటారు. అక్కడ పనిచేసే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు లక్షల్లో జీతాలు ఉంటాయి కాబట్టి వాళ్లకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని బయట ప్రపంచం ఊహిస్తుంది. కానీ, తాజాగా ఒక గూగుల్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌కు ఎదురైన రెంట్ షాక్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో ఒక పెద్ద హాట్ టాపిక్‌గా మారింది. బెంగళూరులో ఆకాశాన్ని తాకుతున్న ఇళ్ల అద్దెలు, అంతకంటే దారుణంగా ఉన్న ట్రాఫిక్ సమస్యలపై ఈ సంఘటన సరికొత్త చర్చకు దారితీసింది.బెంగళూరులోని గూగుల్ ఆఫీస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న దివ్య పోర్వాల్ అనే యువతి, తన ఆఫీస్‌కు దాదాపు 10 కిలోమీటర్ల దూరంలో ఉంటోంది. ఈ దూరం ప్రయాణించడానికి ఆమెకు ప్రతిరోజూ ట్రాఫిక్ వల్ల ఏకంగా 2 గంటల సమయం పడుతుందట. ఈ రోజువారీ నరకం నుండి తప్పించుకోవడానికి, ఆఫీస్ పక్కనే ఇల్లు రెంట్‌కు తీసుకుంటే టైమ్ కలిసి వస్తుందని భావించి ఆమె ఇళ్ల వేట మొదలుపెట్టింది.ఆఫీస్ పరిసరాల్లో, ముఖ్యంగా గేటెడ్ కమ్యూనిటీలలో ఇళ్లను పరిశీలించిన దివ్యకు అక్కడ అద్దెలు చూసి ఫ్యూజులు ఎగిరిపోయాయి. కేవలం ఒకే ఒక్క బెడ్‌రూమ్ ఉన్న చిన్న ఫ్లాట్ (1దీఎఖ) రెంట్ నెలకు ?30,000 నుండి ?40,000 వరకు చెప్తున్నారట. గూగుల్ కంపెనీలో మంచి పొజిషన్‌లో ఉండి, భారీ జీతం తీసుకుంటున్నప్పటికీ, ఒక చిన్న సింగిల్ బెడ్‌రూమ్ ఇంటికి అంత అద్దె కట్టడం వేస్ట్ అని ఆమె భావించింది.దీనితో ఆమె ఒక సంచలన నిర్ణయం తీసుకుంది. నెలకు ?40,000 అద్దె కట్టి జేబు ఖాళీ చేసుకోవడం కంటే, రోజుకు 2 గంటల పాటు ట్రాఫిక్‌లో ప్రయాణించడమే బెటర్ అని ఫిక్స్ అయిపోయింది. ఇదే విషయాన్ని ఆమె సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ (ట్విట్టర్) లో పోస్ట్ చేయడంతో అది కాస్తా విపరీతంగా వైరల్ అయ్యింది.సోషల్ మీడియాలో నెటిజన్ల మధ్య యుద్ధం!ఈ పోస్ట్‌పై బెంగళూరు లో ఉంటున్న ఐటీ ఉద్యోగులు, సాధారణ ప్రజలు పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు.చాలామంది ఐటీ ప్రొఫెషనల్స్ దివ్య నిర్ణయాన్ని సమర్థిస్తూ, "మేము కూడా ఇలాంటి అద్దెల మంటను అనుభవిస్తున్నాము. ఐటీ కారిడార్స్ (ా==, మాన్యతా టెక్ పార్క్) పరిసరాల్లో ఇళ్ల ధరలను కావాలనే పెంచేస్తున్నారు" అని కామెంట్స్ చేస్తున్నారు."కొన్ని పరిశ్రమలలో జీతాలు పెరగకపోయినా, ఈ ఇళ్ల అద్దెలు మాత్రం ఐటీ జీతాలను చూసి డబుల్ అవుతున్నాయి" అని మరికొందరు ఆవేదన వ్యక్తం చేశారు.అయితే, కొందరు నెటిజన్లు భిన్నంగా స్పందించారు. "ఉద్యోగులు ఎప్పుడూ తమ 'కంఫర్ట్ జోన్' లేదా కేవలం ఐటీ ఏరియాల్లోనే ఇళ్ల కోసం వెతుకుతారు, అందుకే అక్కడ డిమాండ్ పెరిగి రేట్లు అలా ఉన్నాయి. కొంచెం పక్కకు వెళ్లి వెతికితే తక్కువ ధరకే ఇళ్లు దొరుకుతాయి" అని సలహాలు ఇస్తున్నారు.బెంగళూరు నగరంలో దాదాపు 1.2 కోట్ల జనాభా ఉంది. ఇన్ఫ్రాస్ట్రక్చర్ సమస్యలు, వర్షం వస్తే రోడ్లు మునిగిపోవడం, గుంతల రోడ్లు.. వీటన్నింటికీ తోడు ఈ అద్దెల భారం ఐటీ ఉద్యోగుల జీవితాలను ఎంత ఇబ్బంది పెడుతున్నాయో ఈ వైరల్ పోస్ట్ నిరూపించింది.

## గీతు మోహన్‌దాస్ యాక్షన్ అవతార్..
## యశ్ టాక్సిక్ బీటీఎస్ వీడియో అదిరిందంతే



కన్నడ, తెలుగు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఒకటి టాక్సిక్ ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ చిత్రంలో కన్నడ స్టార్ హీరో యశ్ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. యశ్ 19వ చిత్రంగా వస్తోన్న టాక్సిక్‌కు పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. సినిమా అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్న వారికి అదిరిపోయే వార్తను గ్లింప్స్ రూపంలో అందించారు మేకర్స్.తెలుగు వార్తలు గీతు మోహన్ దాస్‌కు బర్త్ డే విషెస్ తెలియజేస్తూ డైరెక్టర్‌గా ఆమెలోని యాక్షన్ అవతార్‌ను ప్రేక్షకులకు చూపిస్తూ బీటీఎస్ వీడియోను షేర్ చేశారు. యశ్ అండ్ టీంపై వచ్చే స్టైలిస్ యాక్షన్ ఎపిసోడ్‌ను ఎలా డిజైన్ చేసిందో బీటీఎస్‌వీడియో హింట్ ఇచ్చేస్తుంది. గీతు మోహన్ దాస్ సెట్స్‌లో యాక్షన్ సీన్లను వివరిస్తున్న తీరు టాక్సిక్‌లో యశ్‌లోని నయా స్టైలిష్ అవతార్‌ను చూపించబోతున్నట్టు అర్థమవుతోంది. మొత్తానికి గ్లోబల్ బాక్సాఫీస్‌ను షేక్ చేయాలని గట్టిగానే ఫిక్సయినట్టు తాజా వీడియో చెబుతోంది. ఈ మూవీని కేవీఎన్ ప్రొడక్షన్స్‌పై వెంకట్ కే నారాయణ తెరకెక్కిస్తున్నారు. లేడీ సూపర్ స్టార్ నయనతార, కియారా అద్వానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు.టాక్సిక్ చిత్రంలో బాలీవుడ్ భామలు హ్యూమా ఖురేషి, టారా సుటారియా కీ రోల్స్‌లో నటిస్తుండగా.. అక్షయ్ ఒబెరాయ్ మరో కీలక పాత్ర పోషిస్తున్నాడు. కేజీఎఫ్ ప్రాంఛైజీ తర్వాత యశ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

### ఆగస్టు 7న 'కొరియన్ కనకరాజు' రిలీజ్?
### వరుణ్ తేజ్ మూవీపై ఆసక్తి పెంచుతున్న కొత్త అప్‌డేట్స్!




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా దర్శకుడు మేర్లపాక గాంధీ తెరకెక్కిస్తున్న క్రేజీ ఎంటర్‌టైనర్ 'కొరియన్ కనకరాజు'పై ప్రేక్షకుల్లో రోజురోజుకూ ఆసక్తి పెరుగుతోంది. వినూత్నమైన కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం ఇప్పటికే విడుదలైన టీజర్, ప్రమోషనల్ కంటెంట్‌తో మంచి బజ్‌ను సొంతం చేసుకుంది. ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించిన తాజా అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సినీ వర్గాల సమాచారం ప్రకారం, 'కొరియన్ కనకరాజు' చిత్రాన్ని 2026 ఆగస్టు 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఈ రిలీజ్ డేట్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. అంతేకాకుండా జూన్ మూడో వారంలో ఈ చిత్రానికి సంబంధించిన మరో ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేసే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించగా, కొత్త గ్లింప్స్‌తో సినిమాపై మరింత ఆసక్తి పెంచాలని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన యువ నటి రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తోంది. తాజా తరం ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా కామెడీ, యాక్షన్, ఎమోషన్ అంశాల సమ్మేళనంగా సినిమా రూపొందుతున్నట్లు టాక్ వినిపిస్తోంది.



## చిత్ర పరిశ్రమలో ఇంకా వివక్ష ఉంది.. కాజల్ షాకింగ్ కామెంట్స్

అందం, ఐశ్వర్యం, ఆనందం, ఆసక్తి, ఆకర్షణ, నిరాకరణ, సంతృప్తి, అసంతృప్తి, ఆవేదన అన్నీ కలగలిపిన పరిశ్రమ సినిమా. ఇక్కడ ప్రతిభ, అదృష్టాలను పరీక్షించుకుని ఉన్నంత స్థాయికి చేరుకున్న వారు ఎందరో. తమ కలలను పండించుకోవడానికి నిరంతరం శ్రమిస్తున్నా వారు ఉన్నారు. అదే సమయంలో వివక్ష గొంతెత్తే వారు ఉంటూనే ఉన్నారు. అలాంటి వారిలో ఇప్పుడు కాజల్ అగర్వాల్ చేరారు. లక్ష్మీకల్యాణం అనే తెలుగు చిత్రంతో కథానాయికిగా ఎంట్రీ ఇచ్చారు. ఆ తరువాత వరుసగా అవకాశాలను అందుకుంటూ అగ్ర కథానాయిక స్థాయికి చేరారు. కాజల్ బిజీగా ఉన్న తరుణంలోనే పెళ్లి చేసుకుని సంసార జీవితంలోకి ప్రవేశించారు. అలా ఒక బిడ్డకు తల్లి కూడా అయినా ఈ ఉత్తరాది భామ మళ్లీ నటనపై దృష్టి పెట్టారు. కాజల్ తాజాగా నటించిన ది ఇండియా స్టోరీ చిత్రం జూలై 24న తెరపైకి రానుంది. కమలహాసన్‌తో కలిసి నటించిన ఇండియన్--3 చిత్రం విడుదల కావలిసి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో కాజల్ సందర్భం వచ్చినప్పుడల్లా గ్లామర్ ను ప్రదర్శిస్తూ అవకాశాల వేటలో పడుతున్నారు. తాజాగా చిత్రపరిశ్రమలో వివక్ష గురించి ఒక ఇంటర్వ్యూలో తన ఆవేదనను వ్యక్తం చేశారు. పారితోషికం విషయంలో ఆడ, మగ మధ్య వివక్ష లేదని చెప్పలేను కానీ ఈ పరిస్థితి మారాలి. సినిమా ఇప్పుడు కార్పొరేట్‌గా మారిపోతోంది. అయినా ఆడ, మగ మధ్య పారితోషికం విషయంలో వివక్ష కొనసాగుతూనే ఉంది. నాకు దక్షిణాది చిత్ర పరిశ్రమపై ఆసక్తి ఎక్కువ. నాకు అక్కడ లేని సౌకర్యం దక్షిణాది చిత్ర పరిశ్రమలో కలుగుతుందని కాజల్ అగర్వాల్ పేర్కొన్నారు.

## నా ఆలోచనా విధానాన్ని వాళ్లు అర్థం చేసుకోలేదు..
### హాట్ టాపిక్‌గా కంగనా రనౌత్ కామెంట్స్



ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా వచ్చి సినీ ఇండస్ట్రీలో నిలదొక్కుకోవడమంటే చాలా కష్టమని తెలిసిందే. అందులోనా ప్రత్యేకించి సినీ పరిశ్రమలో రాణించాలనుకునే అమ్మాయిలు ఎన్నో కష్టాలను అధిగమిస్తే కానీ సక్సెస్‌ను అందుకోలేరు. అలా సక్సెస్‌ఫుల్‌గా స్టార్‌డమ్ సంపాదించుకోవడమే కాదు రాజకీయాల్లోకి కూడా ఎంట్రీ చట్టసభల్లోకి అడుగుపెట్టింది బాలీవుడ్ భామ కంగనారనౌత్. ఇండస్ట్రీలో ముక్కుసూటితనంతో మొహమాటం లేకుండా ఏ విషయాన్నైనా కుండబద్దలు కొట్టే అతికొద్ది నటీమణుల్లో టాప్‌లో ఉంటుంది కంగనారనౌత్. ప్రస్తుతం భారత్ భాగ్య విధాత సినిమాలో నటిస్తోంది కంగనా. ఈ మూవీ ట్రైలర్‌కు మంచిస్పందన వస్తోంది. ఈ సందర్భంగా ఓ చిట్ చాట్ సెషన్‌లో తన వ్యక్తిగత జీవిత ప్రయాణం, ప్రొఫెషనల్ జర్నీ, సినిమా గురించి కంగనారనౌత్ పలు విషయాలు షేర్ చేసుకుంది. తన తల్లిదండ్రులు తన ఆలోచన విధానాన్ని అర్థం చేసుకోలేదంటూ కెరీర్ తొలినాళ్లకు సంబంధించిన విషయాన్ని షేర్ చేసుకుంది. తాను ఇండస్ట్రీకి 16, 17 ఏండ్ల వయస్సులో ఎంట్రీ ఇచ్చానని.. ఆ తర్వాత క్వీన్, తను వెడ్స్ మను చిత్రాల్లో మంచి సక్సెస్ అందుకున్నానని చెప్పింది. అయితే తాను మంచి స్టార్‌డమ్ సంపాదించినప్పటికి ఎల్లప్పుడూ తన ఎదుగుదల ఇండస్ట్రీలో తన చుట్టూ ఉన్నవారికి నష్టం కలిగించకూడదని నమ్మానని చెప్పింది కంగనా. తన సక్సెస్‌తోపాటు ఇతరులను కూడా ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలనే కోరిక తనకు ఎప్పుడూ ఉండేదని, ఈ నమ్మకం సిల్వర్ స్క్రీన్‌పై, స్క్రీన్ వెనుక తన నిర్ణయాలను ప్రభావితం చేస్తూనే ఉందని చెప్పుకొచ్చింది కంగనా రనౌత్. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.



## నాగచైతన్య వృషకర్మ నుంచి క్రేజీ న్యూస్.. భారీ మొత్తం పలికిన శాటిలైట్ రైట్స్..!

తండేల్ తర్వాత అక్కినేని నాగచైతన్య కాంపౌండ్ నుంచి వస్తున్న ప్రాజెక్ట్ 'వృషకర్మ' . ఈ మూవీకి విరూపాక్ష ఫేం కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్నాడు. మైథలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో లక్కీ భాస్కర్ ఫేం మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది..వార్తాపత్రిక చందా 2026 డిసెంబర్‌లో ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. వృషకర్మ శాటిలైట్‌రైట్స్‌ను పాపులర్ టీవీ ఛానల్ జీ తెలుగు దక్కించుకున్నట్టు సమాచారం. జీ తెలుగు భారీ మొత్తానికి వృషకర్మ శాటిలైట్ రైట్స్‌ను కొనుగోలు చేసినట్టు ఇన్‌సైడ్ టాక్. దీనికి సంబంధించి త్వరలోనే అధికారిక ప్రకటన కూడా చేయనున్నారట మేకర్స్.తెలుగు వార్తలు వృషకర్మ లో 'లాపతా లేడీస్' ఫేం స్పర్శ్ శ్రీవాస్తవ విలన్‌గా కనిపించనుండటంతో.. ఇంతకీ క్రేజీ యాక్టర్‌ను డైరెక్టర్ కార్తీక్ దండు ఎలాంటి పాత్రలో చూపించబోతున్నాడన్నది మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర సినీచిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై స్టార్ డైరెక్టర్ సుకుమార్ బీవీఎస్ఎన్ ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి అజనీష్ బి.లోక్‌నాథ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

PRINTED, PUBLISHED AND OWNER BY B.JAVEED BASHA Printed at M/S Aliya Publication, #7/235 - A Maniyar Street,Near Main Bazar, Tadipatri - 515411,Anantapur District Andra Pradesh, Published at M/S Aliya Publication, #7/235-A Maniyar Street,Near Main Bazar Tadipatri - 515411 ,Anantapur District,Andra Pradesh - 515411 EDITOR B.JAVEED BASHA RNI. NO : APTEL/2022/90211, Cell : 83339 79192 , 83339 75354 , E-mail : akshratimes@gmail.com